Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 82 విశాఖపట్నం, 04 జనవరి 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలు మరిన్ని కుట్రలకు తెరతీస్తాయి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.3వేలకు పింఛన్ పెంచామని, తాము నూరుశాతం వాగ్దానాలను నెరవేర్చామని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రకటించారు. వృద్ధాప్య పింఛన్లు మూడువేల రూపాయలకు పెంచే కార్యక్రమానికి ఆయన కాకినాడలో శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 66.34 లక్షల మందికి మంచి జరిగేలా నెలకు 2వేల కోట్లు పింఛన్ల ద్వారా ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. పండుగైనా, సెలవైనా ఒకటో తేదీనే పెన్షన్ అందిస్తున్నామని, పేదల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని.. తమను తాము పోషించుకోలేని పరిస్థితి ఎవరికీ రాకూడదని ఆయన అన్నారు.

ఇదే సందర్భంలో ప్రతిపక్షాలపై ముఖ్యమంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాకినాడ ఆర్ఎంసీ గ్రౌండ్‌లో బుధవారం నాడు జరిగిన పింఛన్ల పెంపు కార్యక్రమంలో సీఎం జగన్ చంద్రబాబు-పవన్ల దోస్తీపై విరుచుకుపడ్డారు. 2014లో చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చారని, పేదలకు మూడు సెంట్ల భూమి ఇస్తామని హామీ ఇచ్చి ఒక్క సెంటు కూడా ఇవ్వలేదని, దానిని ప్రశ్నిస్తానన్న దత్తపుత్రుడు కనీసం లేఖ కూడా రాయలేదని మండిపడ్డారు. అవినీతికి పాల్పడిన చంద్రబాబును జైలుకెళ్లి దత్తపుత్రుడు పరామర్శించడంపై సీఎం జగన్ హైరయ్యారు.

రూ. 1150 కోట్ల అభివృద్ధి పథకాలకు ప్రధాని శంకుస్థాపన

విజయవాడ, (పీఐబీ): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న లక్షద్వీప్ లోని కవరత్తి లో అనేక అభివృద్ధి ప్రాజెక్టుల కు శంకుస్థాపన చేయడం తో పాటు, దేశ ప్రజల కు ఆ పథకాల ను అంకితమిచ్చారు. ఆయా ప్రాజెక్టుల విలువ 1150 కోట్ల రూపాయల కు పైనే ఉంది. ఈ రోజు న చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టుల లో సాంకేతిక విజ్ఞానం, శక్తి, జల వనరులు, ఆరోగ్య సంరక్షణ, ఇంకా విద్యలు సహా అనేకమైన రంగాల కు చెందిన పథకాలు భాగం గా ఉన్నాయి. లాప్‌టాప్ స్కీమ్ లో భాగం గా విద్యార్థుల కు ప్రధాన మంత్రి లాప్‌టాప్ లను అందజేశారు. బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమం లో భాగం గా పాఠశాల విద్యార్థుల కు సైకిళ్ళ ను కూడా ఆయన ప్రదానం చేశారు. పిఎమ్ కిసాన్ క్రెడిట్ కార్డుల ను రైతుల కు మరియు మత్స్యకార లబ్ధిదారుల కు ఆయన అందజేశారు.

జన సమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, లక్షద్వీప్ యొక్క శోభ మాటల కు అందనిది అని అభివర్ణించారు. తాను ఆగత్తీ, బంగారం మరియు కవరత్తి లను సందర్శించి, అక్కడి పౌరుల తో భేటీ అయిన సంగతి ని ఆయన ప్రస్తావించారు. "లక్షద్వీప్ యొక్క భౌగోళిక విస్తీర్ణం చిన్నదే అయినప్పటికీ కూడాను ప్రజల మనస్సు లో సాగరమంత లోతైనవి గా ఉన్నాయి" అని ప్రధాన మంత్రి చెప్పు, వారు ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్నందుకు గాను వారి కీ ఆయన తన ధన్యవాదాల ను తెలియ జేశారు.

సుదూర ప్రాంతాల ను, సరిహద్దు ప్రాంతాల ను, కొస్తా తీర ప్రాంతాల ను మరియు ద్వీపాల ప్రాంతాల ను చాలా కాలం గా చిన్నచూపు చూడటం జరిగింది అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. "అటువంటి ప్రాంతాల కు ప్రాధాన్యాన్ని కట్టబెట్టాలి అని మా ప్రభుత్వం సంకల్పించుకొంది" అని ఆయన అన్నారు. మౌలిక సదుపాయాలు, సంధానం, నీరు, ఆరోగ్యం మరియు బాలల సంరక్షణ రంగాల కు సంబంధించిన ప్రాజెక్టుల ను చేపట్టిన సందర్భం లో ఆ ప్రాంత ప్రజల కు ఆయన అభినందనల ను తెలియ జేశారు.

లక్షద్వీప్ యొక్క అభివృద్ధి దిశ లో ప్రభుత్వం నడుం కట్టిన ప్రయాసల ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటించారు. పిఎమ్ ఆవాస్ యోజన (గ్రామీణ) పథకం అమలు లో వంద శాతం ఫలితాల ను సాధించడాన్ని గురించి, ఉచిత ఆహార పదార్థాల సరఫరా ను ప్రతి ఒక్క లబ్ధిదారు చెంతకు తీసుకు పోవడం గురించి, పిఎమ్ కిసాన్ క్రెడిట్ కార్డుల అందజేత ను గురించి, ఆయుష్మాన్ కార్డుల అందజేత ను గురించి, మరి అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ ఎండ్ వెల్ నెస్ సెంటర్ యొక్క అభివృద్ధిని గురించి ప్రధాన మంత్రి వివరించారు. "ప్రభుత్వ పథకాలు అన్నిటినీ లబ్ధిదారులు అందరికీ అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం పరిశ్రమిస్తున్నది" అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) ద్వారా లబ్ధిదారుల కు డబ్బును అందించే పని లో పారదర్శకత ను సాధించడం గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ ప్రక్రియ అవినీతిని చాలా వరకు అరికట్టింది అన్నారు. లక్షద్వీప్ లో ప్రజల హక్కుల ను లాగివేసుకొనేందుకు ప్రయత్నించిన వారిని ఎట్టి పరిస్థితుల లో వదలి పెట్టేది లేదు అంటూ ఆయన హామీని ఇచ్చారు.

వేగవంతమైనటువంటి ఇంటర్ నెట్ నడుపాయాన్ని ఒక వెయ్యి రోజుల లోపల కల్పించడాన్ని గురించి 2020వ సంవత్సరం లో తాను పూచీ ని ఇచ్చిన సంగతి ని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వచ్చారు. కొచి-లక్షద్వీప్ ఐలండ్స్ సబ్‌మరీన్ ఆప్టికల్ ఫైబర్ కనెక్టస్

(మిగతా 2లో)

పశుసంవర్ధక సహాయక పరీక్షల ఆన్సర్ 'కీ' విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పశు సంవర్ధక సహాయకుల పోస్టుల నియామక పరీక్ష ప్రాథమిక కీ విడుదలైంది. కీపై అభ్యంతరాలను జనవరి 3వ తేదీలోగా తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ తెల్పింది. త్వరలో ఫలితాలు వెల్లడిస్తామని, ఫలితాలతో పాటు తుది కీ కూడా వెల్లడి చేస్తామని పేర్కొంది. పశు సంవర్ధక సహాయకుల పోస్టులకు డిసెంబర్ 31న పరీక్ష జరిగిన విషయం తెలిసిందే. పశుసంవర్ధక సబార్డినేట్ సర్వీసులో రెగ్యులర్ ప్రాతిపదికన మొత్తం 1,896 యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ (ఏహెచ్‌ఏ) పోస్టులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. రాత పరీక్షలో ప్రతిభకనబరచిన అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. రాత పరీక్ష, రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. గోపాలమిత్ర/ గోపాలమిత్ర సూపర్‌వైజర్‌గా పనిచేసిన అభ్యర్థులకు వెయిటేజీ ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.22,460 నుంచి రూ.72,810 వరకు జీతంగా చెల్లిస్తారు.

పంచాయతీరాజ్‌శాఖలో కొత్తగా 26 డీడీఓ పోస్టులు మంజూరు ఆంధ్రప్రదేశ్

(మిగతా 2లో)

అసోంలో ఘోర రోడ్డు ప్రమాదం

గోలాఘాట్: అసోంలోని గోలాఘాట్ జిల్లాలో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.

ప్రయాణీకుల బస్సుతో వెళ్తున్న బస్సును ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళలు, ఒక మైనర్ బాలుడు సహా దాదాపు 14 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు.

మరో 27 మంది తీవ్రంగా గాయపడ్డారు. జాతీయ రహదారి 37లోని డెర్గావ్ వద్ద తెల్లవారుజామున 5 గంటలకు ఈ సంఘటన జరిగింది.

సుమారు 45 మందితో గోలాఘాట్ నుంచి టిన్సుకియా వైపు వెళుతున్న బస్సును, అదే మార్గంలో ఎదురుగా వస్తున్న బొగ్గు లోడుతో వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడిన వారిని దేర్గావ్ సివిల్ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన వారిని జోర్హాట్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ జేఎంసీహెచ్‌కి తరలించారు.

కాగా జాతీయ రహదారికి ఒకవైపు రోడ్డు మరమ్మతు లు జరుగుతున్నాయి. అందుకే రెండు వైపుల నుంచి వచ్చే వాహనాలు డివైడర్‌కి ఒకవైపు నుంచే వెళ్తున్నా యి. ఈ క్రమంలో అతి వేగంతో వస్తున్న ట్రక్కు బస్సును ఢీకొట్టిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారని గోలాఘాట్ డిప్యూటీ కమిషనర్ పి ఉదయ్ ప్రవీణ్ తెలిపారు.

బస్సులోని ప్రయాణీకుల్లో ఎక్కువ మంది బరలుఖువా గ్రామానికి చెందినవారు న్నారు. టిన్సుకియాలోనితిలింగఆలయానికివెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

విశాఖ వ్యాలీ స్కూల్ అభివృద్ధిపై కలెక్టర్ సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ వ్యాలీ స్కూల్ పరిధిలో మెరుగైన వసతులను కల్పించాలని, మరింత ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలు చదువుకునేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున నిర్వాహకులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో మౌలిక వసతుల కల్పన, అదనపు భవనాల నిర్మాణం, అడ్మిషన్ల ప్రక్రియ తదితర అంశాలపై కమిటీ సభ్యులు, వివిధ విభాగాల అధికారులతో బుధవారం విశాఖ వ్యాలీ పాఠశాల సమావేశ మందిరంలో సమీక్షించారు. నిబంధనల మేరకు అడ్మిషన్ల ప్రక్రియలను నిర్వహించాలని, ఈ లోగా అదనపు భవనాలకు సంబంధించిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. నూతనంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని,

(మిగతా 2లో)

నగర మేయర్‌తో బంగ్లాదేశ్ డిప్యూటీ హై కమిషనర్ భేటీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బంగ్లాదేశ్ డిప్యూటీ హై కమిషనర్ షెల్లీ సాలిహిన్ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని అమె చాంబర్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా వారి ఇరువురి మధ్య భారత్, బంగ్లాదేశాల మధ్య సంబంధ బాంధ్యాలను మరింత అభివృద్ధి పరచడంలో భాగంగా వివిధ అంశాలపై వారిరువురూ చర్చించారు. ముఖ్యంగా ఎడ్యుకేషన్, టూరిజం, కల్చర్, వ్యాపార అభివృద్ధి, మెడికల్ టూరిజం మరియు జనరల్ టూరిజం మొదలగు అంశాలు గూర్చి చర్చించుకున్నారు.

అలాగే ఆంధ్ర యూనివర్సిటీలో చాలామంది బంగ్లాదేశ్ విద్యార్థులు చదువుతున్నారని డిప్యూటీ హై కమిషనర్ వివరించారు. ఏప్రిల్ 14వ తేదీన బంగ్లాదేశ్ నూతన సంవత్సర వేడుకలు ఉన్నందున ఇక్కడ బంగ్లాదేశ్ విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీలో ఆ వేడుకలు జరుపుకొవడానికి అనుమతి ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. టెక్స్టైల్ పరిశ్రమ సంబంధించిన వ్యాపార కలాపాలను ఇరుదేశాల మధ్య అభివృద్ధి చేయవచ్చని, ఈ రెండు దేశాల మధ్య బాంధవ్యాలు మంచిగా ఉన్నందున మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయవచ్చునన్నారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమానికి, విద్యకు, ఆరోగ్యానికి, అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలకు మరిన్ని సేవలు అందించడం స్వయంగా ఆంధ్రప్రదేశ్లో

(మిగతా 2లో)

అంగన్వాడీల పోరు ఉధృతం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 23 రోజులు నుండి చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఛలో కలెక్టరేట్ కార్యక్రమం జరిగింది. విశాఖలో జివియంసి గాంధీ విగ్రహం వద్ద జరిగిన సభలో అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.దేవి మాట్లాడుతూ ఎన్ని రోజులైన ప్రభుత్వం దిగివచ్చేవరకు సమ్మెను కొనసాగిస్తామని ఎలాంటి బెదిరింపులకు, ఒత్తులకు భయపడేది లేదని స్పష్టం చేసారు.

ఛలో కలెక్టరేట్‌కు ముందుగా జివియంసి వద్దకు విశాఖ జిల్లాలోని భీమిలి, పెందుర్తి, అర్బన్ ప్రాజెక్టులో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మినిలు పెద్దఎత్తున చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం పార్టీ జివియంసి ఫ్లోర్ లీడర్ డా.బి.గంగారావు, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి. కుమార్, యూనియన్ సలహాదారులు బృందావతి, అధ్యక్షురాలు పి.మణి, అధ్యక్షురాలు వై.తులసి మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాలాయాపన చేస్తూ గత 23 రోజుల నుండి అంగన్‌వాడీలను రోడ్డు మీద పెట్టిందన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26,000/-లు చెల్లించాలని, గ్రాడ్యుటీ సౌకర్యం కల్పించాలని, అనవసరమైన యాప్‌లను రద్దు చేయాలని పోరాడుతుంటే ఉద్యోగాలను తొలగిస్తామని నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. ఎన్ని రోజులైన సమస్యలు పరిష్కరించే వరకు పోరాడతామన్నారు.

ఈ రోజు రాష్ట్రంలో పెద్దఎత్తున కార్మికులు పోరాటాలు

(మిగతా 2లో)

రాజధాని అమరావతి అంశం ఏప్రిల్‌కు వాయిదా

అమరావతిని రాజధానిగా కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం వాదోపవాదాలు జరిగాయి. ఈ కేసులో నాలుగు వారాలలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు ఈ కేసును ఏప్రిల్‌కు వాయిదా వేసింది. దీంతో జగన్ ప్రభుత్వం చేపట్టిన రాజధానుల వికేంద్రీకరణ పథకం ఇంతటితో ముగిసిపోయినట్లే భావించాలి.

వచ్చేనెలలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ జారీచేసే అవకాశాలను ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్ సూచించింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నాటినుండి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం కేవలం అపద్ధర్మ ప్రభుత్వంగా ఎన్నికలు అయ్యేంతవరకు కొనసాగుతుంది. ఈ కాలంలో ప్రభుత్వం చేతనంగా కాక యాంత్రికంగా మాత్రమే విధులు నిర్వర్తిస్తుంది. అంతేకాక అధికారికంగా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉండదు. పైగా ఎన్నికల సంఘం అజమాయిషీ కూడా ఉంటుంది.

ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చే పార్టీ తీసుకునే నిర్ణయాలపైనే రాజధానుల అంశం ఆధారపడి ఉంటుంది. వైసీపీ పార్టీ కనుక మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగితే ఈ అంశం సుప్రీంకోర్టులో కొనసాగి కోర్టు ఆదేశాల మేరకు నిర్ణయం జరుగుతుంది. తెలుగుదేశం ప్రభుత్వం గనుక అధికారంలోకి వస్తే అమరావతిలోనే రాజధాని యథావిధిగా కొనసాగుతుంది.

అవ్వా తాతేల ఆనందమే మా ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే

పెరిగిన రూ.3000ల పెన్షన్లను పంపిణీ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పింఛన్లు పెంచుకుంటూ పోతామన్న హామీని మీ బిడ్డగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) అన్నారు.బుధవారంనాడు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సూతనంగా మంజూరైన,పెరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు సభాధ్యక్షత వహించగా నియోజకవర్గ శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు(కన్నబాబు) ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లు కేవలం వృద్ధులకు మాత్రమే కాదని,రకరకాల సమస్యలతో బాధపడుతున్న అర్హులైన వాళ్లందరికీ అందుతున్నాయని, పింఛన్లు రూ.2,750 నుంచి రూ.3000కి పెంచామన్నారు. ఖర్చుకు సైతం వెనకాడకుండా సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం పాడుపడుతున్నారని. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు చూస్తున్నా వాటన్నింటినీ మరిచిపోతు ప్రతి పక్షాలు ప్రభుత్వం మీద అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం యలమంచిలి మున్సిపాలిటీ, మండలంలో సూతనంగా పెరిగిన పెన్షన్లని ఆయన స్వయంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్.రాణి అమ్మాజి,ఎంపిడిఓ అప్పలనాయుడు,మున్సిపల్ వైస్ చైర్మన్ పిళ్ళా రమా కుమారి,ఎంపిపి బోడెపు గోవింద్,ఏ ఎమ్ సి వైస్సార్ బొడ్డపు ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు,గుప్తా,త్రినాథ్, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి రాము,కౌన్సిలర్లు సత్తిబాబు, శ్రీను, మరిపేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు దూది నర్సింహమూర్తి, సర్పంచ్ రాజాన మహాలక్ష్మి,వైసిపి నాయకులు, పిల్లా త్రినాథ్(డాక్టర్),దానిరి కుమార్ (పెదపల్ల) తదితరులు పాల్గొన్నారు.

హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో పాడిరైతుల అవగాహన సదస్సు

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో గోకివాడ గ్రామంలో హెరిటేజ్ డైరీ జోనల్ మ్యానేజర్ వి.దివాకర్ బుధవారం నాడు పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డైరీకి పాలు పోస్తున్న పాడి రైతుల పశువులకు కేవలం రూ.50లకే

కృతిమ గర్భధారణ అందిస్తున్నామని తెలిపారు.తదుపరి హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి.నాగ అప్పారావు మాట్లాడుతూ పాడి రైతుల కష్ట సుఖాల్లో డైరీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృతిమ గర్భధారణ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంత్రపు శేషు మాట్లాడుతూ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఒక్క హెరిటేజ్ డైరీ మాత్రమే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు ప్రమాదంలో మరణిస్తే రూ.2 లక్షలు, సహజ మరణానికి రూ. 50వేలను కుటుంబంలో నామినికి

అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సహజ మరణం చెందిన రైతు యొక్క నామినికి రూ.50 వేల రూపాయలు అందజేసి ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ ప్రవీణ్ కుమార్,అసిస్టెంట్ రాము,పాడి రైతులు ఎస్.అబద్దం, ఎన్. వెంకటి, ఎస్.నూరిబాబు,కె.నూక అప్పారావు, ఆర్. కొండబాబు, డి. గోవింద, ఎస్.రమణ, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

గురువారం 04-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : బ. అష్టమి సా. 06.10
నక్షత్రం : హస్త ప. 02.49
వర్జ్యం : రా. 11.29 ల 01.12

బహిరంగ వేలం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం పార్కిల్ ఆఫీసు నందు అన్‌క్లెయిమ్‌డ్ / అన్ ఐడెంటిఫైడ్ పార్కిల్స్‌ను జనవరి 6వ తేదీ, శనివారం ఉదయం 11గంటలకు ద్వారకా బస్సు స్టేషన్, విశాఖపట్నం నందున్న పార్కిల్ ఆఫీసు వద్ద బహిరంగంగా వేలం వేస్తున్నట్టు, ఆసక్తి కలవారు ఈ బహిరంగ వేలం నందు పాల్గొనవలసినదిగా ఆంధ్రప్రదేశ్ జిల్లా రవాణా అధికారి ఒక ప్రకటనలో కోరారు.

విద్యార్థులకు ట్యాబ్ లు,అవ్వా తాతలకు పెన్షన్లు పంపిణీ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'విద్యా కానుక' ద్వారా విద్యార్థులకు ఉచిత ట్యాబ్స్ పంపిణీ చేస్తుందని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు(కన్నబాబు) అన్నారు. ఈ నేపథ్యంలో మండలంలో పంచదార్ల గ్రామంలో గల బుధవారం నాడు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 8 వతరగతి చదువుతున్న విద్యార్థులకు ఆయన ట్యాబ్ లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సీఎం జగన్ మామయ్య మీరంతా కార్పొరేట్ స్థాయిలో చదువు కోవాలని విద్యా దీవెన, విద్యా కానుక, అమ్మ ఒడి లాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టారని వీటి ద్వారా ఉన్నవారు,లేనివారు అనే తేడా లేకుండా విద్యార్థులందరూ సమానంగా విద్యనభ్యసించే అవకాశం కలిగిందన్నారు. 'నాడు నేడు' కార్యక్రమం ద్వారా పాఠశాలలను అడ్వాన్స్ టెక్నాలజితో తీర్చిదిద్దారని విద్యార్థులు అందరూ కూడా సంక్షేమ పథకాలను వినియోగించుకుంటూ బాగా చదవాలని విద్యార్థులని దీవించారు. అనంతరం ముఖ్యమంత్రి తన పాదయాత్రలో అవ్వాతాతలకు ఇచ్చిన



మాటను నిలబెట్టుకుంటూ రూ. 2,750ల నుంచి రూ.3000 లకు పెన్షన్లు పెంచారని అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా పెరిగిన పెన్షన్లను ఆయన చేతుల మీదగా గ్రామంలో గల అవ్వాతాతలకు పంపిణీ చేశారు.మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ,తాళిల్లూర్ పి.భాగ్యవతి,ఎంపిడిఓ కె.ఎన్.కొండలరావు,జెడ్పిటిసీ దూళి నాగరాజు, ఎంపిపి జి.శారీషా శ్రీనుబాబు,మండల పార్టీ అధ్యక్షులు పిన్నమరాజు కిషోర్ బాబు,సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ,గ్రామ సర్పంచ్లు, ఎంపిటిసి, రాంబిల్లి వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ రేవాక రాము, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అమర్నాథ్ ను కలిసిన పాయకరావుపేట వైసిపి ఇంచార్జ్ కంబాల జోగులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గానికి వైసీపీ ఇన్చార్జిగా నియమితులైన కంబాల జోగులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ను బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పాయకరావుపేట ఇన్చార్జిగా నియమితులు కావడం పట్ల కంబాల జోగులకు మంత్రి అభినందనలు తెలియజేశారు.

(మొదటి పేజీ తరువాయిలు)

రూ. 1150 కోట్ల అభివృద్ధి పథకాలకు ప్రధాని శంకుస్థాపన

(కె.ఎల్.ఐ-ఎస్.ఎఫ్.ఎస్) ప్రాజెక్టును ప్రజల కు ఈ రోజు న అంకితం చేయడమైంది. మరి ఇది లక్ష్యద్వీప్ లో ప్రజల కు 100 రెట్ల వేగవంతమైనటువంటి ఇంటర్ నెట్ ప్రాప్తి కి పూచీ పడుతుంది అని ఆయన వివరించారు. ఇది ప్రభుత్వ సేవలు, వైద్య చికిత్స, విద్య, ఇంకా డిజిటల్ బ్యాంకింగ్ ల వంటి సౌకర్యాల ను మెరుగు పరుస్తుంది అని ఆయన అన్నారు. లక్ష్యద్వీప్ ను ఒక లాజిస్టిక్స్ హబ్ గా అభివృద్ధి పరచేందుకు ఉన్న అవకాశాలు దీనితో బలాన్ని పుంజుకోనున్నాయి అని ఆయన వివరించారు. లో టెంపరేచర్ థర్మల్ డీసెలినేశన్ (ఎల్‌టిటిడి) ప్లాంట్ ను కడ్‌మత్ లో నెలకొల్పుతున్న సంగతి ని గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రస్తావిస్తూ, లక్ష్యద్వీప్ లో ప్రతి ఒక్క కుటుంబాని కి నల్లా ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సంబంధించిన పనులు త్వరితగతిన ముందుకు సాగుతున్నాయి అన్నారు.

ప్రముఖ పర్యావరణవేత్త అలీ మానిక్‌ఫాన్ తో తాను లక్ష్యద్వీప్ కు చేరుకోగానే సమావేశం అయినట్లు ప్రధాన మంత్రి చెప్పారు. ఆయన లక్ష్యద్వీప్ ద్వీప కల్పం యొక్క సంరక్షణ దిశ లో చేసిన పరిశోధనల ను మరియు నూతన అవిష్కరణల ను గురించి కూడా ప్రధాన మంత్రి వివరించారు. శ్రీ అలీ మానిక్‌ఫాన్ కు 2021 వ సంవత్సరం లో పద్మ శ్రీ పురస్కారాన్ని ప్రసుత ప్రభుత్వం ఇవ్వడం పట్ల శ్రీ నరేంద్ర మోదీ అమిత సంతృప్తి ని వ్యక్తం చేశారు. లక్ష్యద్వీప్ లో యువతీ యువకుల విద్యాభ్యాసం మరియు నూతన అవిష్కరణ ల రంగం లో వారి ముందంజ కు గాను కేంద్ర ప్రభుత్వం మార్గాన్ని సిద్ధం చేస్తాంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ రోజు న విద్యార్థుల కు సైకిళ్ళ ను మరియు లాప్ టాప్ లను అందజేసిన సంగతి ని ఆయన ప్రస్తావించారు. మునుపటి కాలం లో లక్ష్యద్వీప్ లో అగ్రగామి విద్య బోధన సంస్థ అంటూ ఒకటైనా లేదుటీ దీనితో యువత ఈ దీవుల నుండి ఇతర ప్రాంతాల కు తరలి వెళ్ళారు అని ఆయన అన్నారు. ఉన్నత విద్య బోధన సంస్థల ను ప్రారంభించే దిశ లో తీసుకొన్న చర్యల ను గురించి శ్రీ నరేంద్ర మోదీ వివరిస్తూ, ఎంజ్రాట్ మరియు కడ్‌మత్ దీవుల లో ఆర్ట్స్ ఎండ్ సైన్స్ కోర్సుల ను మొదలు పెట్టడం తో పాటు మినికాయ్ లో పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. "ఇవి లక్ష్యద్వీప్ లో యువతీ యువకుల కు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తున్నాయి" అని ఆయన అన్నారు.

హజ్ యాత్రికుల కోసం చేపట్టిన చర్యలు లక్ష్యద్వీప్ లోని ప్రజల కు కూడా ప్రయోజనం కలిగించాయి అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెప్పారు. హజ్ వీజా నిబంధనల ను సరళతరం చేయడాన్ని గురించి, అలాగే వీజా పొందడం కోసం అమలవుతున్న ప్రక్రియ ను డిజటలైజ్ చేయడం గురించి, 'మెహరమ్' లేకున్నా, హజ్ యాత్ర కు వెళ్ళేందుకు మహిళల కు అనుమతి ని ఇవ్వడం గురించి ఆయన వివరించారు. ఈ ప్రయాసల తో 'ఉమ్‌రా' కోసం వెళుతున్న భారతీయుల సంఖ్య గణనీయం గా వృద్ధి చెందింది అని ఆయన అన్నారు.

ప్రపంచ సముద్ర సంబంధిత ఆహార బజారు లో భారతదేశం తన వాటా ను పెంచుకోవడం కోసం చేస్తున్న కృషి ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా తెలియ జేశారు. ఈ కృషి ద్వారా లక్ష్యద్వీప్ కు మేలు చేకూరుతున్నది. ఎలాగంటే స్థానిక టూనా చేపల ను జపాన్ కు ఎగుమతి చేయడం సాధ్యపడింది అని ఆయన అన్నారు. ఎగుమతుల కు అనువైన నాణ్యమైన స్థానిక చేపల నిలవల అవకాశాలు మత్స్యకారుల జీవన రూపురేఖల ను గణనీయం గా మార్చివేయగలుగుతాయని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సీవీడ్ ఫార్మింగ్ కు గల అవకాశాల ను అన్వేషించడం గురించి కూడా ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతం లో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి అని ఆయన నొక్కి చెప్పారు. కవరత్తీ లో మొట్టమొదటిసారి గా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ అండదండల తో కూడిన సౌర శక్తి పథకం ఆ తరహా కార్యక్రమాల లో ఒక కార్యక్రమం అని ఆయన తెలిపారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 75 సంవత్సరాల కాలం లో (అజాదీ కా అమృత్ కాల్) భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందినటువంటి దేశం గా అవిష్కరించడం లో లక్ష్యద్వీప్ యొక్క పాత్ర ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ఈ కేంద్రపాలిత ప్రాంతాన్ని అంతర్జాతీయ పర్యటక చిత్రపటం లో స్థానాన్ని దక్కించుకొనేటట్లుగా ప్రభుత్వం చేస్తున్న కృషి ని గురించి ప్రధాన మంత్రి వివరించారు. ఇటీవలే ఇక్కడ ముగిసినటువంటి జి-20 సమావేశం గురించి ఆయన ప్రస్తావించి, లక్ష్యద్వీప్ అంతర్జాతీయ గుర్తింపు ను సంపాదించుకొంది అన్నారు. సర్వదేశ దర్శన పథకం లో భాగం గా లక్ష్యద్వీప్ ను దృష్టి లో పెట్టుకొని ఒక నిర్దిష్ట గమ్యస్థానాల తో కూడినటువంటి బృహత్ ప్రణాళిక కు రూపకల్పన జరుగుతున్నదని ఆయన వెల్లడించారు. రెండు బ్లూ-ఫ్లాగ్ బీచ్ లకు లక్ష్యద్వీప్ నిలయం గా ఉన్న విషయాన్ని ఆయన దాటిచెప్పు, కడ్‌మత్ మరియు సుహేలీ దీవుల లో వాటర్ విలా ప్రాజెక్టుల అభివృద్ధి జరిగిన అంశాన్ని ప్రస్తావించారు. "లక్ష్యద్వీప్ క్రూజ్ టూరిజమ్ పరం గా ఒక ప్రధానమైన గమ్యస్థానం గా మారుతోంది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. అయిదు సంవత్సరాల కిందటి కాలం తో పోల్చి చూసినప్పుడు ఈ ప్రాంతాని కి విచ్చేస్తున్న యాత్రికుల సంఖ్య లో అయిదు రెట్ల వృద్ధి నమోదు అయింది అని ఆయన అన్నారు. భారతదేశ పౌరులు విదేశాల కు సందర్శించాలి అని నిర్ణయం తీసుకొనేందుకు ముందు గా దేశం లో కనిపిం పదిహేను స్థలాల ను చూడాలి అనే తన పిలుపును గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ సందర్భం లో పునరుద్ఘాటించారు. విదేశాల లో ద్వీప దేశాల ను చూడదలుచుకొనే వారు లక్ష్యద్వీప్ కు వెళ్ళాలి అని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. "మీరు ఒకసారి లక్ష్యద్వీప్ యొక్క శోభ ను తిలకించారా అంటే, ప్రపంచం లోని ఇతర ప్రదేశాలు ఈ ప్రాంతం ముందు వెల వెలబోతాయి సుమా" అని ఆయన అన్నారు.

లక్ష్యద్వీప్ లో ప్రజల జీవన సౌలభ్యాన్ని, ప్రయాణ సౌలభ్యాన్ని, మరి వ్యాపార నిర్వహణ సంబంధి సౌలభ్యాన ని పూచీ పడటం కోసం సాధ్యమైన ప్రతి ఒక్క చర్య ను కేంద్ర ప్రభుత్వం తీసుకొంటూనే ఉంటుంది అంటూ ప్రధాన మంత్రి సభికుల కు హామీ ని ఇచ్చారు. "ఒక ఎకనిక్ భారత్ యొక్క రూపకల్పన లో లక్ష్యద్వీప్ ఒక బలమైనటువంటి భూమిక ను పోషిస్తుంది" అని చెప్పి ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమం లో లక్ష్యద్వీప్ లెఫ్టినెంట్ గవర్నరు ప్రఫుల్ పటేల్ తదితరులు పాలుపంచుకొన్నారు.

పశుసంవర్ధక సహాయక పరీక్షల ఆన్సర్ 'కీ' విడుదల

పంచాయతీరాజ్‌శాఖలో అదనంగా 26 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీడీఓ) పోస్టులను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం (జనవరి1) ఉత్తర్వులు జారీ చేసింది. 2020లో డిప్యూటీ డైరెక్టర్ కేడర్‌లో 51 డీడీఓ పోస్టులను ప్రభుత్వం సృష్టించింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్‌కు ఒకరు చొప్పున డీడీఓని నియమించింది. రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను 26కి పెంచడంతో, రెవెన్యూ డివిజన్ల సంఖ్య 77కి చేరింది. దీంతో కొత్తగా ఏర్పాటైన రెవెన్యూ డివిజన్లు పలాస, బొబ్బిలి, పీలేరులతో, చింతూరు, భీమునిపట్నం, ఆడపిల్లిగూడెం, ఉయ్యూరు, తిరువూరు, నందిగామ, బాపట్ల, చీరాల, రేపల్లె, నర్సాపల్లి, కనిగిరి, పత్తికొండ, ఆత్మకూరు, డోన్, గుంతకల్, పుట్టపర్తి, బద్వేల్, పులివెందుల, రాయచోటి, నగరి, పలమనేరు, కుప్పం, శ్రీకాళహస్తి కేంద్రాలకు డీడీఓ పోస్టులను మంజూరు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

గేట్-2024 అడ్మిట్ కార్డులు విడుదల

గ్రాడ్యుయేట్ అప్టిట్యూడ్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్-2024) పరీక్ష అడ్మిట్ కార్డులు బుధవారం విడుదలయ్యాయి. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) వెబ్‌సైట్ నుంచి అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది దాదాపు 8 లక్షలకు పైగా విద్యార్థులు గేట్ పరీక్ష రాయనున్నారు. ఫిబ్రవరి 3, 4, 10, 11 తేదీల్లో దేశవ్యాప్తంగా వివిధ పరీక్ష కేంద్రాల్లో గేట్ పరీక్షలు జరగనున్నాయి.

విశాఖ వ్యాలీ స్కూల్ అభివృద్ధిపై కలెక్టర్ సమావేశం

ఏలైనంత త్వరగా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పాఠశాల బస్సుల ఫిట్నెస్ను పరీక్షించాలని, ఇతర అంశాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. పిల్లల సంఖ్య, ఇతర అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త బస్సులను సమకూర్చాలని సూచించారు. క్రీడా మైదానాన్ని మరింత అభివృద్ధి చేయాలని, పచ్చదనం పెంపొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి అన్ని రకాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

సమావేశంలో విశాఖ వ్యాలీ స్కూల్ ప్రిన్సిపాల్ డా. ఈశ్వరీ ప్రభాకర్, డీఈవో చంద్రకళ, డీటీసీ రాజరత్నం, కమిటీ సభ్యులు డి.ఎస్. వర్మ (ఎఎంఎస్ఎస్ హెచ్.ఆర్. హెడ్), కమల్ జీత్ (కేంద్రీయ విద్యాలయం వాల్తేర్ ప్రిన్సిపాల్), టి.ఎస్.ఆర్. ప్రసాద్ (విశ్రాంత పోలీసు అధికారి), ప్రత్యేక ఆహ్వానితులు సీఎం రవి ప్రసాద్ (సి.ఎ.), వీఎంఆర్డీఎ సీతా శివప్రసాద్, బలరామరాజు, కె. హర్ష తదితరులు పాల్గొన్నారు.

నగర మేయర్‌తో బంగ్లాదేశ్ డిప్యూటీ హై కమిషనర్ భేటీ

పరిశీలించామని ఇదే పద్ధతిని బంగ్లాదేశ్ అవలంబించేందుకు కృషి చేస్తామని ఆయన మేయర్ కు తెలియజేశారు.

తదుపరి నగర మేయర్ మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య వ్యాపార అభివృద్ధికి తప్పకుండా కృషి చేయడం జరుగుతుందని, ఎంతోమంది బంగ్లా దేశ ప్రజలు విశాఖలో తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, జివిఎంసి పరంగా వారికి ఎటువంటి ఆటంకాలు లేకుండా వ్యాపారం చేసుకునేందుకు అనుమతులు కూడా కల్పిస్తున్నామని ఆయనకు వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ అభివృద్ధిలోకి వచ్చిన తర్వాత ఇరుదేశాల మధ్య మరింత వ్యాపారాభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో విద్య, వైద్య, సంక్షేమం వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ప్రజలకు గ్రామ, వార్డు సచివాలయ సంస్థ ద్వారా మెరుగైన సదుపాయాలు అందిస్తున్నామని డిప్యూటీ హై కమిషనర్ కు మేయరు వివరించారు విశాఖ నగరంలో విద్యుత్తును అదా చేస్తూ లెండ్ బేస్ మరియు ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థను జివిఎంసి ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్తును అదా చేయడమే కాకుండా ఆర్థికపరమైన లాభాన్ని కూడా జీవీఎంసీ చేకూర్చుకుంటుందని తెలిపారు విశాఖ నగరంలో మహిళల్ సౌలభ్యం కొరకు ప్రత్యేకంగా మొబైల్ పింక్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. నగరంలో 50 శాతం పచ్చదనాన్ని పెంపొందించేందుకు భవనాలపై, అపార్టుమెంట్లు పై, గేటెడ్ కమ్యూనిటీ ల వద్ద టెర్రస్ గార్డెన్ మిద్దె తోటలను ఏర్పాటు చేసుకునేందుకు నివాసితులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడమైనదని మేయరు డిప్యూటీ హై కమిషనర్ కు వివరించారు.

అంగన్వాడీల పోరు ఉధృతం

జరుగుతున్నాయన్నారు. అంగన్వాడీ, మున్సిపల్, సమగ్రశిక్షాఖియాన్ ఉద్యోగులు దీర్ఘకాలం నుండి సమ్మెలు చేస్తుంటే వీరి సమస్యలపై మాట్లాడానికి సమయం లేకపోవడం అన్యాయమన్నారు. ముఖ్యమంత్రి జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా తమ పార్టీ బలబలాలు అంచాన వేసుకుంటూ అభ్యర్థులను మార్పు చేస్తున్నారని మార్పవలసినది అభ్యర్థులను కాదు తన ఆలోచనలని పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్‌ల కోసం పోరాడుతుంటే వారిని పోలీసులను పెట్టి బలవంతంగా అరెస్టులు చేయడం, కేసులు పెట్టడం, లాఠీచార్జీలు చేయడం సరికాదన్నారు. కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వానికైన భవిష్యత్ ఉండదని హెచ్చరించారు. గతంలో అంగన్‌వాడీలను గుర్రాలతో తొక్కించిన చంద్రబాబు నాయుడును చిత్తుచిత్తుగా ఓడిరచారని ఇప్పుడు వైఎస్ జగన్ ప్రభుత్వానికి అదే గతి పడుతుందని హెచ్చరించారు.

సిఐటియు కార్యదర్శులు ఎం.సుబ్బారావు, ఆర్.ఎస్.ఎన్.మూర్తి, జి.అప్పలరాజు, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎల్.జె.నాయుడు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యు.ఎస్.ఎన్.రాజు, ఐద్వా జిల్లా నాయకులు అనంతలక్ష్మి, ప్రభావతిలు, ఐఎఫ్‌టియు నాయకులు మల్లన్న, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, అంబేద్కర్ తదితరులు వీరికి సంఘీభావంగా మాట్లాడారు.

అనంతరం ఛలో కలెక్టరేట్‌కు ప్రదర్శనగా బయలుదేరిన అంగన్‌వాడీలను పోలీసులు బలవంతంగా అరెస్టులు చేసి పోలీసు, ఇతర ప్రైవేటు వాహనాల్లో పోలీస్ బేరక్స్‌కు తరలించారు. ఈ అరెస్టుల్లో యూనియన్ గౌరవసలహాదారులు బృందవతి, కార్యదర్శి ఎల్.దేవి లకు చేతులకు బలమైన గాయాలు అయ్యాయి. పోలీసుల తోపులాటల్లో అనేకమందికి గాయాలు అయ్యాయి.

ఈ ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్. శోభారాణి, కె.పద్మావతి, బి.భవానీ, ఎం.వెంకటలక్ష్మి, ఆర్.నాగేశ్వరి, సాయి సరస్వతి, రామలక్ష్మి, శ్యామల, ఎ.సత్య., పాపవేణి, బి.ఈశ్వరమ్మ, ఆర్.ఈశ్వరమ్మ, తదితరులతో పాటు వందలాది మంది అంగన్‌వాడీలు హాజరయ్యారు.

ఇవిఎంలపై విస్తృత అవగాహన

విజయనగరం: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఇవిఎం)పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సరవణ ప్రక్రియ ప్రగతిని వివరించారు. ప్రస్తుతం దరఖాస్తుల పరిశీలన జరుగుతోందని చెప్పారు. ఈ నెల 22న ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. డిసెంబరు 23 నుంచి ఇవిఎంలపై అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. దీనిలో భాగంగా జిల్లా కేంద్రంలో, నియోజకవర్గాల్లో నమూనా ఇవిఎంలను ఏర్పాటు చేసి, ఓటు వేసే ఎవిధాన్ని అందరికీ వివరిస్తున్నామని తెలిపారు. అలాగే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నమూనా ఇవిఎంలలో ప్రత్యేక వాహనాల్లో అన్ని పోలింగ్ కేంద్రాలలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. మొత్తం 1154 పోలింగ్ స్టేషన్లకు గానూ ఇప్పటికే 670 కేంద్రాల్లో అవగాహనా కార్యక్రమాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఆదివాసీ నివాస ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలను ఇవిఎంల వినియోగం పట్ల మరింత చైతన్యవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్డి అనిత, వివిధ నియోజకవర్గాల ఇఆర్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, సరగడ రమేష్‌కుమార్, దయానంద్, సోములు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

గురువారం 04-01-2024

ఇంద్రియాలు

సృష్టిలో మానవజన్మ ఎంతో క్లిష్టమైనది. అతడు పుట్టడంతోనే అతనిలో మమేకమై ఉన్నవి పదకొండు ఇంద్రియాలు.

పదకొండులో...

అయిదు జ్ఞానేంద్రియాలు,

అయిదు కర్మేంద్రియాలు, మనసు ఉన్నాయి.

1. శ్రోత్రం (చెవి), 2.త్వక్ (చర్మం), 3. చక్షుషీ (కన్నులు), 4. జిహ్వ (నాలుక), 5. నాసికా (ముక్కు) అనేవి జ్ఞానేంద్రియాలైతే..

1. పాయు (మలద్వారం), 2. ఉపస్థ (మూత్రద్వారం), 3. హస్త (చేతులు), 4. పాద (కాళ్లు), 5. వాక్ (మాట) అనేవి కర్మేంద్రియాలు. ఈ పదింటికి చివర మనసు.

ఇదీ ఇంద్రియ సమూహం.

ఈ పదకొండు ఇంద్రియాలు పదకొండు విధాలుగా మనిషిని కష్టపెడతాయి. ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తాయి.

ఇంద్రియనిగ్రహం అనేది మనిషికి బతుకు సమస్య.

ఇంద్రియాలు గుర్రాల వంటివని, రథాన్ని నడిపే సారథి పగ్గాలను సమర్థంగా పట్టుకొని అదుపు చేయకపోతే గుర్రాలు ఇష్టం వచ్చిన దిక్కుకు ప్రయాణిస్తాయని, అప్పుడు ప్రమాదాలు సంభవిస్తాయని, కనుక సారథి వంటి మనిషి ఇంద్రియాలు అనే గుర్రాల పగ్గాలు లాగి అదుపులో పెట్టుకోవాలని అంటాడు మనువు.

1. మనిషి సంయమనాన్ని కోల్పోతే చెవులు చెడు మాటలనే వింటాయి. 2. చర్మం పనికిరాని స్పర్శను కోరుతుంది. 3. కళ్లు అశ్లీలాన్ని చూస్తాయి. 4. నాలుక అనారోగ్యకరమైన రుచులను కోరుతుంది. 5. ముక్కు దుర్గంధాలనే స్వీకరిస్తుంది. 6. మల, మూత్ర ద్వారాలు పనిచేయకుండా పోతాయి. 7. కాళ్లూ, చేతులూ హింసను ఆచరిస్తాయి. 8.మాట అదుపు తప్పుతుంది. ఇలా పది ఇంద్రియాలు చేసే నష్టం ఒక ఎత్తయితే. 9.మనసు అనే పదకొండో ఇంద్రియం చేసే నష్టం ఒక ఎత్తు.

అసలు పది ఇంద్రియాలను మంచిగాను, చెడుగాను మార్చేది మనసే. మనసు చెప్పినట్లే ఇంద్రియాలు వింటాయి. అందుకే వాల్మీకి - 'ఇంద్రియాల సత్ప్రవర్తనకు, అసత్ప్రవర్తనకు మనసే మూలకారణం' అని రామాయణ మహాకావ్యంలో అంటాడు. చెడు వినకుండా, చెడు కనకుండా, చెడు అనకుండా, చెడు తినకుండా, చెడు అఘ్రాణించకుండా ఉండగలిగేవాడే జితేంద్రియుడని శాస్త్రాల ప్రబోధం. ఇలా ఉండాలంటే మనిషి మొదట జ్ఞానవంతుడు కావాలి. జ్ఞానంలేని కర్మాచరణ పిచ్చివాడి చేతిలో రాయి వంటిదే. అది ఎవరిమీదనైనా పడవచ్చు. నిప్పును తాకితే కాలుతుందని తెలిసిన జ్ఞాని, నిప్పును తాకడానికి సాహసించడు. ఆ విషయం తెలియని బాలుడు నిప్పును తాకి చేతులు కాల్చుకుంటాడు. కనుక ఏ పనిచేసే సమయంలో అయినా ఆ పనికి సంబంధించిన జ్ఞానం అవసరం. లేకుంటే ఇంద్రియాలు మనిషిని పక్కదారి పట్టిస్తాయి. ఇంద్రియాలు అదుపులో ఉన్నంతవరకు మనిషి ఉజ్జ్వలంగా వెలిగిపోతాడు. ఇంద్రియాల్లో ఏ ఒక్కటి అదుపుతప్పినా, అన్ని ఇంద్రియాలూ క్రమంగా పట్టుతప్పిపోతాయి. పర్యవసానంగా మనిషిలోని ప్రజ్ఞ నశించిపోతుంది. ప్రకృష్టమైన (విశిష్టమైన) జ్ఞానమే ప్రజ్ఞ. అంటే అన్నింటినీ చక్కగా గుర్తించే గుణం. అది ఉన్నంతకాలం మనిషి మెదడు అనే యంత్రం పనిచేస్తుంది. మెదడును చక్కగా ఉంచుకోవడానికి 'పరిశుద్ధమైన ఆహారాన్ని మాత్రమే ప్రతినిత్యం స్వీకరించాలి. అలా స్వచ్ఛమైన ఆహారాన్ని తినడంవల్ల ఇంద్రియాలన్నీ పటిష్ఠంగా ఉంటాయి. అవి దృఢంగా ఉన్నప్పుడే మెదడు బాగా పనిచేస్తుంది. జ్ఞాపకశక్తి వర్ధిల్లుతుంది'. ఇంద్రియాల వెనక ఉన్న ఇంతటి సాంద్రమైన విషయాన్ని మనిషి ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. అందువల్ల జితేంద్రియుడు (ఇంద్రియాలను జయించినవాడు) కావాలో, ఇంద్రియజితుడు (ఇంద్రియాలతో ఓడి పోయినవాడు) కావాలో తేల్చుకోవలసింది మనిషే!

6వ నాబార్డ్ క్రాఫ్ట్స్ మేళా 2024

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం 6వ నాబార్డ్ క్రాఫ్ట్స్ మేళా, 2024ను 03 జనవరి నుండి 12 జనవరి 2024 వరకు విజయవాడలోని మారిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తాంది.

నాబార్డ్ గత 6 సంవత్సరాల నుండి రాష్ట్ర స్థాయి క్రాఫ్ట్ మేళాను నిర్వహిస్తాంది. ఇది సాంప్రదాయ చేనేత, హస్తకళలు మరియు అనేక మంది నైపుణ్యం కలిగిన కళాకారులు, స్వయం సహాయక బృందం సభ్యులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు మరియు వ్యవసాయానికి వెలుపల జీవనోపాధి అవకాశాలను ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక వేదిక. తమ అద్భుతమైన సృష్టి ద్వారా మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి కృషి చేసిన నిర్మాతల సంస్థలు.

వెంకటగిరి, మంగళగిరి, పోచంపల్లి, మహేశ్వరి (మధ్యప్రదేశ్), కలంకారి, కొండపల్లి, ఏటికొప్పాక, తిరుపతికి చెందిన చెక్క బొమ్మలు, యూనికి చెందిన గాజు ఉత్పత్తులు, లెదర్ తోలుబొమ్మలు, జూట్ బ్యాగులు, ఆభరణాలు వంటి ఉత్పత్తులను ప్రదర్శించే 69 స్టాళ్లను ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ మరియు తెలంగాణ నుండి అలంకార మరియు ఇతర ఉత్పత్తులు, ఆదనంగా, ఎగ్జిబిషన్లో డిజిటల్ లావాదేవీలను పెంచడానికి మరియు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించడానికి బ్యాంకులకు 02 స్టాల్స్ కేటాయించబడ్డాయి.

క్రాఫ్ట్స్ మేళాను ప్రారంభించారు. K.సునీత, IAS, కార్యదర్శి, చేనేత మరియు జోళి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం నాబార్డ్ సిటిఎం ఎం.ఆర్ గోపాల్ నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథులు హాజరయ్యారు. AO బషీర్, రీజనల్ డైరెక్టర్, RBI- ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం: ఎం. రవీంద్రబాబు, GM, SLBC కన్వీనర్, ఆంధ్రప్రదేశ్: అదితి సింగ్, సబ్ కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా. రాకేష్ కశ్యప్, చైర్మన్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, బి రాంచంద్రయ్య మరియు ఎస్ వెంకట రత్నం. CGMలు. APCOB: పి రవి వర్మ, కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్, MSR చంద్ర మూర్తి, DGM, NABARD, M.M బెహరా, DGM, నాబార్డ్, ఎ. శ్యామ్ మనోహర్, సీఈవో, కృష్ణా డీసీసీబీ, ప్రారంభోత్సవానికి బ్యాంకు సీనియర్లు, ప్రభుత్వ అధికారులు కూడా హాజరయ్యారు.

KVS ప్రసాద్, GM, NABARD పాల్గొనేవారిని స్వాగతించారు మరియు ఈవెంట్ గురించి మరియు కళాకారులకు, కళాకారులకు మరియు వినియోగదారులకు కూడా దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. శ్రీ ఎమ్ ఆర్ గోపాల్ తన ప్రధాన ఉపన్యాసం సందర్భంగా వివిధ హస్తకళా కార్యక్రమాలలో నిమగ్నమైన వ్యక్తుల ప్రయోజనం కోసం నాబార్డ్ చేపడుతున్న ప్రదర్శన మరియు ఇతర కార్యకలాపాల ఉద్దేశాలను వివరించారు. కష్టపడ్డ అవసరాలను అర్థం చేసుకుని, తమ ఉత్పత్తులను మెరుగుపరిచేందుకు తగిన అభిప్రాయాన్ని తీసుకోవాలని ఆయన కళాకారులకు సూచించారు. విశాఖపట్నంలోని CMR సెంట్రల్ కళాకారులు తమ ఉత్పత్తులను ఎత్తుయిస్తున్న నాబార్డ్ యొక్క స్టాల్-ఇన్-మాల్ చొరవ గురించి కూడా ఆయన తెలియజేశారు.

కె సునీత, ఐఎఎస్, చేనేత మరియు జాళి శాఖ కార్యదర్శి తన ప్రారంభోపన్యాసంలో గ్రామీణ కళాకారులకు మార్కెట్ మద్దతు కోసం నాబార్డ్ చేస్తున్న కృషికి తన సంతోషాన్ని మరియు సంతృప్తిని వ్యక్తం చేశారు. వివిధ మార్కెట్ అవసరాలతో తమ ఉత్పత్తులను చక్కగా తీర్చిదిద్దుకోవాలని మరియు మేళాకు హాజరయ్యే ఇతర కళాకారుల నుండి ఉత్తమ పద్ధతులను నేర్చుకోవాలని ఆమె కళాకారులకు సలహా ఇచ్చారు.

ప్రముఖులందరూ ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని మీడియాను అభ్యర్థించారు.

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. కొత్తూరు గ్రామంలో దేవినగర్ (దొంగ గడ్డ) పై 17. 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన స్లాబ్ కల్వర్టును మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అలాగే మళ్ళ భాస్కర్ రావు ఏరియాలో 18.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కల్వర్టును మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అలాగే కొత్తూరు గ్రామంలో సుమారు 20 లక్షల రూపాయల వేయంతో నిర్మించిన సీసీ కాలువలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి ఎంపీ బీసెట్టి సత్యవతి పాల్గొన్నారు.స్థానిక నాయకులు బీసెట్టీ జగన్, ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దిరిపి కుమార్ , డాక్టర్ విష్ణు మూర్తి, జెడ్పీ కోప్షన్ మెంబర్ జోసెఫ్, మలసాల భరత్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ పడమటమ్మ అమ్మవారిని దర్శించుకొని, మొక్కును చెల్లించుకున్న మాజీ ఎమ్మెల్యేపీలా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కశింకోట మండలం, విస్సన్నపేటలో ఉన్న శ్రీ పడమటమ్మ అమ్మవారిని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు కుటుంబ సమేతంగా అమ్మవారికి ఘటాలను సమర్పించారు. అనంతరం కశింకోట మండలం తెలుగుదేశం పార్టీ శ్రేణులకు వన భోజనాలు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విశాఖ నగరపాలక సంస్థ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, యువనాయకులు పీలా శ్రీకాంత్,కాయల మురళి, ఉగ్గిన రమణ మూర్తి, కుంబ్రాపూ రాము నాయుడు ,వెంకటాట రాము, వేగి గోపీకృష్ణ, సిద్ధి రెడ్డి శ్రీనివాసరావు,షేక్ బాబర్ , సిద్ధి రెడ్డి సూర్యనారాయణ, చిద్దిరెడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రాజాధిరాజ వాహనేము పై స్వామివారి తిరువీధి సేవ

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతం పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కలికి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా బుధవారం ఉదయం రాజాధిరాజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా ఆలయంలో ఉదయం నిత్య కార్యక్రమంలో యధావిధిగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని రాజాధిరాజ వాహనము పైన గోదాదేవి అమ్మవారిని పల్లకీలోనూ అధిష్టింపు చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలో తిరుప్పావై లోని కుత్తువిళక్కరియ కొట్టుక్కాల్ కట్టిల్ మేల్ 19వ పాశురముతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు.అనంతరం తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాదనియోగము జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

దేముని గుమ్మం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దేవుని గుమ్మం వెంకటేశ్వర స్వామి అలయాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మంత్రి అమర్నాథ్ కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మంత్రి అమర్నాథ్ ఆశీర్వదించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సకల రాజ్యలక్ష్మి గోవింద, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామ్ రాజు, కార్పొరేటర్ మందపాటి సునీత, పాలకవర్గ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం గిరిబాబు, పులఖండం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పురవీధులలో శ్రీరామ చరిత గానం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జైశ్రీరామ్ ...జై జై శ్రీరామ్... తగరపువలస, చిట్టివలస రామాలయం మెయిన్ రోడ్ నుండి ఆంధ్ర బ్యాంక్ మీదుగా కాలినడకన అరట్ల నగర్ పుర వీధుల్లో శ్రీరాముని యొక్క జీవిత చరిత్ర గురించి చెప్పు, శ్రీరాముని యొక్క భావజాలాలు ప్రతి హిందువు పాటించాలని, ప్రతి మానవుడు హిందూ ధర్మాన్ని పాటించాలని, హిందువులందరూ ఐక్యంగా ఉండి భక్తి భావాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు శ్రీరామ భక్తబృందం వారు. ఈ కార్యక్రమంలో ప్రవచకులు శ్రీ రామకృష్ణ ఆనంద్ జిల్లా పశు గణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పుడు, కొప్పల రమేష్, తమ్మిన రాము, మణికంఠ స్వీట్స్ నాగరాజు, గాడు వెంకటనారాయణ, కంటు భక్త రామానాయుడు, రాధిక, అప్పారావు, రాజారావు, గాడు వెంకట్రావు, కనకల అప్పలరాజు, కేబుల్ వెంకట్రావు, బోని గణేష్, తదితరులు పాల్గొన్నారు.

అన్న సీమారాధన కార్యక్రమానికి బియ్యం బస్తాలు అందించిన సంజా బాబు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని పెందుర్తి నియోజకవర్గం పరిధి పరవాడ మండలం లంకెలపాలెం నందు ఉన్నటువంటి నవదుర్గ శక్తిపీఠం ఆధ్వర్యంలో నిత్యం నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) తనయుడు ముత్యాల సతీష్ బాబు చేతుల మీదుగా పట్టణంలోని నర్సింగరావు పేటలోని ప్రధాన కార్యాలయం నందు మంగళవారం బియ్యం బస్తాలను శక్తి పీఠం సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ శక్తి పీఠం ఆధ్వర్యంలో సమీప ప్రాంతాల్లో సంచరిస్తున్న ఆశ్రులకు, వృద్ధులకు, వికలాంగులకు ఆకలి తీర్చే క్రమంలో భాగంగా అనునిత్యం సేవలందించే ఈ పీఠానికి చేయూతనందించే పనిలో భాగంగా ఈ బియ్యం బస్తాలను సంజా బాబు తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు, సంజా టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

11వ వార్డులో ఎంవీవీ పాదయాత్ర

అరిలోవ, (విశాఖ సమాచారమ్): 11వ వార్డు 18, 30 సచివాలయాల పరిధి అన్న నగర్, బాలాజి నగర్, తొటగరువు, గాంధీనగర్ ప్రాంతాలలో కొనసాగిన తూర్పు సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్ర సందర్భంగా ఆయన ప్రతి గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో అన్ని వర్గాలను పలకరించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో నవరత్నాలతో సంక్షేమ బాట పరిచారని అన్నారు. 2024లో మళ్లీ అతనే ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా ముక్త కంఠంతో సమర్థించాలని కోరారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

చలికాలంలో నలుపు ఎండు ద్రాక్ష తప్పని సరిగా తినాలి

ఎండుద్రాక్షను ఆయుర్వేదంలో 'జీవన రక్షకుడు'గా పరిగణిస్తారు. ఇది డ్రై ఫ్రూట్‌గా వర్ణించబడింది మరియు అనేక ఔషధ ప్రయోజనాల కోసం కూడా ఉపయోగించ బడుతుంది. ఇది పొడి దగ్గు మరియు శ్వాసకోశాన్ని మెరుగుపరిచే సహజ లక్షణాలను కలిగి ఉంది. ఈ రోజుల్లో చలి నిరంతరం పెరుగుతోంది మరియు కాలుష్యం కూడా నిరంతరం పెరుగుతోంది. ఎండు ద్రాక్షను తీసుకుంటే, అది చాలా వేగంగా ప్రయోజనాలను అందిస్తుంది.

శీతాకాలం ప్రారంభం నుండే కాలుష్యం కూడా నిరంతరం పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో దగ్గు మరియు కఫం చాలా సమస్యాత్మకంగా మారతాయి. డాక్టర్ దగ్గరకు వెళితే చాలా మందులు రాస్తారు. దీంతో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తుంటారు. కానీ ఈ కలుషిత కాలంలో ఎండుద్రాక్షను తీసుకుంటే, దగ్గు మరియు కఫం నుండి ఉపశమనం పొందడమే కాకుండా, కడుపుకు కూడా చాలా మేలు చేస్తుంది. ఆయుర్వేదం ఎండు ద్రాక్షను ప్రత్యేకంగా పరిగణిం చింది. ఇది చాలా మందులలో ఉపయోగించ బడుతుంది. ఎండుద్రాక్ష శీతాకాలంలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

మీరు శీతాకాలంలో ఆరోగ్యకరమైన స్నాక్ ఎంపికగా నల్ల ఎండుద్రాక్షను కూడా తీసుకోవచ్చు. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడటమే కాకుండా చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. నల్ల ఎండుద్రాక్ష బరువు తగ్గడంలో మీకు సహాయపడుతుంది మరియు మీ కొలెస్ట్రాల్ మరియు రక్తపోటు స్థాయిలను నియంత్రణలో ఉంచడంలో సహాయ పడుతుంది. వాటిని రాత్రంతా నీటిలో నానబెట్టడం ద్వారా, వాటి ఆరోగ్య ప్రయోజనాలు అనేక రెట్లు పెరుగుతాయి. ఎందుకంటే అలా చేయడం ద్వారా వాటిలో యాంటీ-ఆక్సిడెంట్ల పరిమాణం పెరుగుతుంది.

పచ్చి ద్రాక్ష కంటే ఎండు ద్రాక్ష ఎక్కువ మేలు చేస్తుంది:

ముందుగా బ్లాక్ రిసిన్స్ అంటే ఏమిటో, ఎండుద్రాక్షకి ఎంత లేదా ఉందో తెలుసుకుందాం. నిజానికి రెండూ రకాల ఎండిన ద్రాక్షలున్నాయి మరియు ఎండబెట్టిన తర్వాత వాటి లక్షణాలు మరియు ప్రభావాలు పెరుగుతాయి. నల్ల ద్రాక్షను ఎండబెట్టడం ద్వారా నల్ల ఎండుద్రాక్షను తయారు చేస్తారు. ఇది కేక్, ఖీర్ మరియు బర్ఫీ మొదలైన అనేక రకాల డెజర్ట్‌లలో కూడా ఉపయోగించ బడుతుంది. నలుపు ఎండుద్రాక్షలో జుట్టు రాలడం తగ్గించడం నుండి మలబద్ధకం నుండి ఉపశమనం పొందడం వరకు లెక్కలేనన్ని ప్రయోజనాలు ఉన్నాయి. దాని ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుందాం.

ఎండుద్రాక్ష యొక్క అతిపెద్ద ప్రయోజనాలు:

1. పొడి దగ్గు మరియు శ్వాసకోశాన్ని మెరుగుపరుస్తుంది

2. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది

ఎండుద్రాక్ష కూడా పొట్టకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. అంటే జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీనికి కారణం ఇందులో ఇనుము మరియు మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు కూడా ఉన్నాయి, ఇది కాకుండా ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. వాటి ప్రయోజనం ఏమిటంటే, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది మరియు ప్రేగులలో సూక్ష్మక్రిములు పెరగవు. ఎండు ద్రాక్షలోని మరో ప్రత్యేకత ఏమిటంటే ఇది ఎసిడిటీని నియంత్రిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగు పరచడంలో సహాయపడుతుంది.

3.రక్తహీనతను నివారిస్తుంది

మీరు ఎండు ద్రాక్షను నేరుగా తిన్నా లేదా నీటిలో నానబెట్టి తిన్నా, అది శరీరానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఇది నీటిలో నానబెట్టడం వలన అది మృదువుగా మారుతుంది మరియు దానిలోని విటమిన్లు మరియు ఖనిజాలను పూర్తిగా విడుదల చేస్తుంది. దీని వినియోగం శరీరంలో రక్తం ఏర్పడే ప్రక్రియను ప్రారంభిస్తుందని ఆయుర్వేదం కూడా చెబుతోంది. అందువల్ల, రక్తహీనతతో బాధపడుతున్న వ్యక్తులు ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఎండుద్రాక్షను తినడం మంచిది. ఇది రక్తంలో నైట్రిక్ ఆక్సైడ్లు పెంచుతుంది, ఇది రక్త ప్రసరణను సాఫీగా చేస్తుంది. దీని ప్రయోజనం ఏమిటంటే ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయ పడుతుంది. ఎండుద్రాక్షను సాధారణంగా తింటే, అది తియ్యదనం కలిగి ఉన్నప్పటికీ, అది చక్కెరను పెంచడానికి అనుమతించదు.

4. రక్తంలో షుగర్ లెవల్స్ పెంచదు

మామూలుద్రాక్ష కంటే ఎండుద్రాక్ష యొక్క తీపి కొద్దిగా ఎక్కువ. ఎండుద్రాక్షలో కొద్దిగా పులుపు ఉంటుంది. అయినప్పటికీ, దాని తీపి శరీరానికి ఎటువంటి దుష్ప్రభావాలను కలిగించదు. ఎండు ద్రాక్ష తీసుకోవడం వల్ల కండరాలు ఫిట్‌గా ఉంటాయని ఆయుర్వేదం కూడా చెబుతోంది. అప్పుడే వ్యాయామం చేసే లేదా క్రీడల్లో పాల్గొనే యువత ఎండు ద్రాక్ష తినాలని సూచించారు. మల్లయోధుల ఆహారంలో ఎండుద్రాక్ష ఖచ్చితంగా చేర్చబడుతుంది. ఇది బరువును నియంత్రిస్తుంది. దీనికి కారణం నానబెట్టిన ఎండు ద్రాక్షను తిన్నప్పుడు వాటిలోని తీపి మరియు పీచు కారణంగా కడుపు నిండుతుంది అంటే మానసికంగా నిండుగా ఉంటుంది, అందుకే త్వరగా ఆకలి వేయదు.

5. బోలు ఎముకల వ్యాధిని నివారించడంలో సహాయపడుతుంది

పొటాషియం కాకుండా, నల్ల ఎండుద్రాక్షలో చాలా కాల్షియం ఉంటుంది. ఇది ఎముకలకు చాలా మేలు చేస్తుంది. అధ్యయనాల ప్రకారం, నల్ల ఎండుద్రాక్షలో ఉండే సూక్ష్మపోషకాలు బోలు ఎముకల వ్యాధి రాకుండా నిరోధించడంలో సహాయ పడతాయి.

6. నెరిసిన జుట్టు మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది

మీరు చలికాలంలో జుట్టు పొడిబారడం మరియు చీలిపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటు న్నట్లయితే, ప్రతిరోజూ నల్ల ఎండుద్రాక్ష తినడం ప్రారంభించండి. అవి ఇనుము యొక్క పవర్‌హౌస్, మరియు పెద్ద మొత్తంలో విటమిన్ సి ని కలిగి ఉంటాయి, ఇది ఖనిజాలను వేగంగా గ్రహించడంలో సహాయపడుతుంది మరియు జుట్టుకు పోషణను అందిస్తుంది.

7. రక్తపోటును అదుపులో ఉంచుతాయి

మీరు రక్తపోటు సమస్యతో పోరాడుతుంటే నల్ల ఎండుద్రాక్ష ఉపశమనాన్ని అందిస్తుంది. ఎండుద్రాక్షలో అధిక పొటాషియం స్థాయిలు రక్తంలో సోడియంను తగ్గించడంలో సహాయ పడతాయి మరియు రక్తపోటును నియంత్రణలో ఉంచడంలో సహాయపడతాయి.

8. మలబద్ధకం

నల్ల ఎండుద్రాక్షలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం సమస్య నుండి ఉపశమనాన్ని అందిస్తుంది మరియు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

9. రక్తహీనతను దూరంగా ఉంచుతుంది

రక్తహీనతతో బాధపడేవారు కూడా నల్ల ఎండుద్రాక్షలను క్రమం తప్పకుండా తినడం వల్ల ప్రయోజనం పొందవచ్చు, ఎందుకంటే వాటిలో అధిక మొత్తంలో ఐరన్ ఉంటుంది. ఇవి కాకుండా, నల్ల ఎండుద్రాక్ష రుతుస్రావం సమయంలో నొప్పి నుండి ఉపశమనం అందించడంలో సహాయ పడుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడుతుంది. దీనితో పాటు, ఇది శక్తి స్థాయిలను మెరుగు పరచడంలో సహాయపడుతుంది.

10. నల్ల ఎండుద్రాక్షను నానబెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలు

మీరు నానబెట్టిన ఎండుద్రాక్షను తినవచ్చు. వాటిని నానబెట్టడం వల్ల జీర్ణం సులభం అవుతుంది. కొన్ని ఎండుద్రాక్షలను రాత్రంతా నానబెట్టి ఉదయం ఖాళీ కడుపుతో తినాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

మీరు వాడే టూత్‌పేస్ట్ కొనేటప్పుడు ఇది గుర్తుంచుకోండి

మనమందరం ఉదయం లేవగానే క్రమం తప్పకుండా పళ్ళు తోముతాము. టూత్‌పేస్ట్ అనేది దంతాలను బ్రష్ చేయడానికి ఉపయోగించే ముఖ్యమైన పదార్థం. నెలలో ఏదైనా కొన్నా, కొనకపోయినా టూత్‌పేస్టు కొనేస్తాం. ఈ టూత్‌పేస్ట్ మన నోటి మరియు దంతాలలోని సూక్ష్మక్రిములను చంపడంలో సహాయపడుతుంది. నోటి దుర్వాసనను తొలగించి నోటిని శుభ్రంగా మరియు తాజాగా ఉంచుతుంది.

ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఒకరికి క్యాన్సర్ రావడానికి అనేక కారణాలున్నాయి. మనం తినే ఆహారాల నుండి మనం ఉపయోగించే కొన్ని ఉత్పత్తుల వరకు ఏదైనా క్యాన్సర్‌కు కారణం కావచ్చు. వాటిలో ఒకటి టూత్‌పేస్ట్. ఆశ్చర్యం ఏముంది?

అవును, మనం వాడే టూత్‌పేస్ట్ క్యాన్సర్‌కు కూడా కారణం కావచ్చు. దీనికి కారణం టూత్ పేస్టులలోని కొన్ని రసాయనాలు. ఈ కెమికల్స్ ఎక్కువ కాలం వాడితే క్యాన్సర్ వస్తుంది. టూత్‌పేస్ట్‌లో ఎలాంటి రసాయనాలు కొనకూడదో ఇప్పుడు చూద్దాం.

ట్రైక్లోసన్: ట్రైక్లోసన్ ఒక యాంటీ మైక్రోబియల్ పదార్థం. ఇది బ్యాక్టీరియా మరియు శిలీంధ్రాల పెరుగుదలను నిరోధిస్తుంది. ఇది టూత్‌పేస్ట్, సబ్బులు మరియు కాస్మెటిక్ ఉత్పత్తులలో ఉపయోగించడానికి FDA- ఆమోదించబడిన రసాయన సమ్మేళనం.

కానీ అధ్యయనాలు ట్రైక్లోసన్ యొక్క దీర్ఘకాలిక ఉపయోగంతో, ఇది శరీరంలోని అనేక హార్మోన్ల పనితీరుకు ఆటంకం కలిగిస్తుందని తేలింది. మరియు ఈ రసాయనం స్త్రీ సెక్స్ హార్మోన్ ఈస్ట్రోజెన్ నుండి థైరాయిడ్ హార్మోన్ల వరకు ప్రతిదానిని ప్రభావితం చేస్తుంది, నెమ్మదిగా బహుళ అవయవ పనితీరును నిలిపివేస్తుంది మరియు వివిధ రకాల క్యాన్సర్లను పేరేపిస్తుంది. ముఖ్యంగా, ఈ రసాయనం చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

కాబట్టి ఈ రసాయనం ఉన్న టూత్‌పేస్ట్‌ను ఉపయోగించవద్దు.

కృత్రిమ స్వీటెనర్లు మరియు రుచులు: సాచరిన్ వంటి కొన్ని సంకలనాలు సాధారణంగా సురక్షితమైనవిగా పరిగణించ బడుతున్నప్పటికీ, అవి క్యాన్సర్ సంభావ్యతతో ముడిపడి ఉన్నాయి. పాత అధ్యయనంలో, సాచరిన్ క్యాన్సర్‌కు కారణమవుతుందని తేలింది. అయితే అందుకు పక్కా ఆధారాలు లేవు. అస్పర్టమే గట్ బాక్టీరియా మరియు రక్తంలో చక్కెర స్థాయిలకు అంతరాయం కలిగిస్తుంది, ఇది ఇన్సులిన్ సమస్యలకు దారితీస్తుంది.

డైథనోలమైన్ : డెథనోలమైన్ అనేది టూత్‌పేస్ట్‌లో ఫోమింగ్ ఏజెంట్. 1998లో జరిపిన ఒక అధ్యయనంలో జంతువులకు పర్యంచే ఇథనోలమైన్‌లు క్యాన్సర్‌కు కారణమవుతాయని కనుగొన్నారు. అదే అధ్యయనంలో డైథనోలమైన్ శరీరంలోని హార్మోన్లపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని కూడా కనుగొన్నారు. కాబట్టి ఈ డైథనోలమైన్‌ను ఆహార ఉత్పత్తులకు జోడించకుండా ఉండటం ఉత్తమం.

పారాబెన్స్: టూత్‌పేస్ట్ వంటి వివిధ కాస్మెటిక్ ఉత్పత్తుల జీవితాన్ని పొడిగించడానికి పారాబెన్‌లను ఉపయోగిస్తారు. అయినప్పటికీ, ఇవి ఈస్ట్రోజెన్ పనితీరును దెబ్బతీస్తాయి మరియు రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి ఈ పారాబెన్ అధికంగా ఉండే టూత్‌పేస్ట్‌లను ఉపయోగించకుండా ఉండటం మంచిది.

కాబట్టి మీరు క్యాన్సర్‌ను నివారించాల నుకుంటే, మీరు తదుపరిసారి టూత్‌పేస్ట్ కొనడానికి వెళ్లినప్పుడు, పైన పేర్కొన్న కలుషిత రసాయనాలు ఉన్నాయో లేదో తనిఖీ చేయండి మరియు వీలైతే, ఆ రకమైన టూత్‌పేస్ట్‌లను కొనకండి.

మాటిమాటికీ స్వీట్స్ తినాలని అనిపిస్తోందా?

నేటి కాలంలో మధుమేహ సమస్య ప్రతి ఇంట్లోనూ ఉంది. ప్రపంచవ్యాప్తంగా మధుమేహంతో బాధపడుతున్న వారి సంఖ్య చాప కింద నీరులా విస్తరిస్తోంది. ఒక్కసారి మధుమేహం వస్తే దాన్ని పూర్తిగా నయం చేయలేం కానీ అదుపులో ఉంచుకోవచ్చు. ప్యాంక్రియాస్ నుంచి ఇన్సులిన్ హార్మోన్ స్రవిస్తుంది. ఈ ఇన్సులిన్ స్రవించకపోయినా లేదా అవసరమైన దానికంటే తక్కువగా ఉన్నా బహుళ సమస్యలు తలెత్తుతాయి. అప్పుడే బ్లడ్ షుగర్ పెరుగుతుంది. అధిక బరువు ఉన్నవారికి కూడా ఈ మధుమేహం వచ్చే అవకాశం ఉంది.

ఇలాంటి వారు చక్కెర తక్కువగా తినాలి. అసలు తినకపోవడమే మంచిది. ఒక రోజులో ఖచ్చితంగా 25 గ్రాముల చక్కెర కంటే ఎక్కువ తినకూడదు. అయితే చక్కెర తినాలనే కోరికను మాత్రం కంట్రోల్ చేయలేం. అందుకే షుగర్ అదుపులో ఉండాలంటే కొన్ని నియమాలు పాటించాలి.

మీకు ఏప్పుడైనా తీపి తినాలని అనిపించినప్పుడు నీళ్లు తాగాలి. ఒక గ్లాసు నీళ్లు తాగితే దాహం తీరుతుంది. స్వీట్లు తినాలనే కోరిక ఉండదు.

సమయానికి భోజనం తినాలి. సమతుల్య భోజనం తీసుకోవాలి. ఆహారంలో తగినంత ప్రోటీన్, ఫైబర్ ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి. మినుములు, తృణధాన్యాలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలి. ఇది రక్తంలో చక్కెరను పెంచదు. అందుకే సరైన సమయానికి ఆహారం తీసుకోవాలి.

భోజనం చేసేటప్పుడు తృప్తిగా తినాలి. టీవీ, ఫోన్ చూస్తూ తింటే అధికంగా తినే అవకాశం ఉంది. కార్బోహైడ్రేట్లు, స్వీట్లు ఎక్కువగా లాగించేస్తుంటారు. బరువుగా నెమ్మదిగా తినడం అలవాటు చేసుకోవాలి.

తగినంత నిద్ర అవసరం. ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. ఇంటికి కేకులు, స్వీట్లు, పేస్ట్రీలు తీసుకురాకూడదు. అప్పుడే తక్కువ తింటారు. కృత్రిమ స్వీటెనర్లకు దూరంగా ఉండాలి. కోకా కోలా, థమ్సప్ వంటి కూల్‌డ్రింక్స్ తాగకూడదు. పండ్ల రసం, కాన్డ్ వాటర్ తాగాలి. రోజూ వాకింగ్ కి వెళ్లాలి. ఇలా చేయడం వల్ల తినడం పట్ల పెద్దగా ఆసక్తి ఉండదు. నోటిలో చూయింగ్ గమ్ నమిలితే స్వీట్లు ఎక్కువ తినాలనిపించదు.

కళ్లకి డయాబెటిస్ వ్యాధి ఎలాంటి సమస్యలు తెస్తుంది?

మధుమేహం కారణంగా అనేక రకాల వ్యాధులు సంభవించడం ప్రారంభిస్తాయి. అయితే శరీరంలో ఎక్కువగా ప్రభావితమయ్యేవి కండ్లు. వీటికి డయాబెటిస్ వ్యాధి ఎలాంటి సమస్యలు తెస్తుందో చూద్దాము. మధుమేహం కంటికి చాలా హాని కలిగిస్తుంది. మధుమేహం వల్ల వచ్చే కంటి సమస్యలను డయాబెటిక్ రెటినోపతి అంటారు.

ఈ సమస్య దృష్టి సమస్యలు లేదా అంధత్వానికి కారణం కావచ్చు. అంతేకాకుండా ఇది కంటి రక్త నాళాలను కూడా దెబ్బతీస్తుంది. రక్తనాళాలు దెబ్బతినడం వల్ల కళ్లలో వాపు సమస్య రావచ్చు.

కళ్ల నుంచి విపరీతంగా నీరు కారడంతో పాటు వాపు కూడా రావచ్చు. రక్తనాళాలు దెబ్బతినడం వల్ల కళ్లలో రక్త ప్రసరణ ఆగిపోతుంది. ఇది అస్పష్టమైన దృష్టి లేదా అంధత్వానికి కారణం కావచ్చు.

మీ జుట్టు ఒత్తుగా పెరగాలంటే ఈ ఫుడ్స్ తినండి

జుట్టు రాలడం నేడు ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య. చుండ్రు, జుట్టు రాలడం, నెరిసిపోవడం, జుట్టు రాలడం వంటి సమస్యలతో చిన్నవారి నుంచి పెద్దల వరకు అందరూ ఉంటారు. మీ జుట్టు సంరక్షణతో పాటు మీరు తినే ఆహారం కూడా ఒక కారణం.

మీరు తినే ఆహారాలు మీ శారీరక ఆరోగ్యంపైనే కాకుండా మీ జుట్టు ఆరోగ్యంపై కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. అందువల్ల, నిపుణులు మీ జుట్టుకు పోషణనిచ్చే పోషకమైన ఆహారాన్ని తినాలని సిఫార్సు చేస్తున్నారు. ఈ రోజుల్లో చాలా మంది మంచి జుట్టు కోసం బయోటిన్ రిచ్ ఫుడ్స్ తీసుకుంటున్నారు. ఇది ఒక గొప్ప పరిష్కారం.

బయోటిన్, నీటిలో కరిగే B7 విటమిన్, జుట్టు నాణ్యతను మార్చగల సామర్థ్యం కోసం అందం మరియు ఆరోగ్య పరిశ్రమలో ప్రసిద్ధి చెందింది. కానీ ఒక్క బయోటిన్ తీసుకోవడం వల్ల మీ జుట్టు పూర్తిగా మారదని తెలుసుకోవాలి. అయితే, బయోటిన్ తీసుకోవడం వల్ల మీ జుట్టుకు ఎంత మేలు జరుగుతుందో ఇక్కడ తెలుసుకుందాం.

జుట్టు ఆరోగ్యానికి: జుట్టు రాలడాన్ని ఎదుర్కొవడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, మీరు బయోటిన్‌కు మించి ఆలోచించాలి. మీ శరీరానికి ఏది అవసరమో దానిపై ఆధారపడి వివిధ పోషకాలు మరియు విటమిన్లు ముఖ్యమైనవి. ఉదాహరణకు, తగినంత ఇనుము లేకపోవడం వల్ల మీరు జుట్టును కోల్పోతారు. ఐరన్ సప్లిమెంట్లను తీసుకోవడం దీనికి సహాయపడుతుంది.

మీ జుట్టు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి విటమిన్ డి మరియు కాల్షియం ముఖ్యమైనవి. జుట్టు యొక్క బిల్డింగ్ బ్లాక్స్, ప్రోటీన్లు మరియు అమైనో ఆమ్లాలు కూడా జుట్టు పెరుగుదలకు ముఖ్యమైనవి. బయోటిన్‌తో సహా బి-కాంప్లెక్స్ విటమిన్లు పరోక్షంగా కొత్త జుట్టు పెరుగుదలను ప్రభావితం చేయవచ్చు లేదా జుట్టు రాలడాన్ని నెమ్మదింపజేసే ప్రక్రియలలో సహాయ పడతాయి.

అలాగే, విటమిన్లు A, C మరియు E శరీరం యొక్క అంతర్గత ప్రక్రియలకు మద్దతు ఇవ్వడం ద్వారా మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడతాయి.

జుట్టు ఆరోగ్యంలో బయోటిన్ పాత్ర: జుట్టు ఆరోగ్యానికి బయోటిన్ యొక్క ప్రాముఖ్యత తరచుగా నొక్కి చెప్పబడుతుంది. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మరియు జుట్టు రాలడాన్ని నివారించడానికి ఇది చాలా అవసరం అని చెప్పబడింది. బయోటిన్ శరీరంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నప్పటికీ, జుట్టు ఆరోగ్యంపై దాని ప్రభావం తరచుగా ఎక్కువగా అంచనా వేయబడుతుంది.

బయోటిన్ ప్రధానంగా కెరాటిన్‌ను పెంచడంలో సహాయపడుతుంది మరియు కొల్లాజెన్ సంశ్లేషణకు దోహదం చేస్తుంది, ఇది బలమైన మరియు ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి ముఖ్యమైనది. అయినప్పటికీ, బయోటిన్ నేరుగా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది లేదా తిరిగి పెరగడాన్ని ప్రోత్సహిస్తుందని నిరూపించడానికి శాస్త్రీయ ఆధారాలు లేవు.

విటమిన్లు ఎ, సి, డి మరియు ఇ, జింక్, బి విటమిన్లు, ఐరన్, బయోటిన్, ప్రోటీన్ మరియు ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ వంటి ముఖ్యమైన పోషకాలను తగినంతగా తీసుకోకపోవడం వల్ల జుట్టు పెరుగుదల మందగిస్తుంది మరియు జుట్టు రాలడానికి దారితీస్తుంది. కాబట్టి, ఈ పోషకాహార లోపాలను సరిదిద్దడం వల్ల జుట్టు రాలడాన్ని నయం చేయడంతోపాటు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

బయోటిన్ ప్రయోజనాల గురించి వాస్తవం: బయోటిన్ యొక్క ప్రాథమిక ప్రయోజనం కెరాటిన్ సంశ్లేషణను ప్రోత్సహించడం మరియు విరిగిపోవడం వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించడం ద్వారా ఇప్పటికే ఉన్న జుట్టును బలోపేతం చేయడం అని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే, సమగ్ర జుట్టు సంరక్షణ కోసం కేవలం బయోటిన్‌పై ఆధారపడటం మంచిది కాదు.

జుట్టు రాలడాన్ని నేరుగా ఆపగల లేదా వేగంగా జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే మ్యాజిక్ పిల్ లేదు. బదులుగా, సమతుల్య ఆహారం, తగినంత ఆర్ద్రీకరణ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని కలిగి ఉన్న జుట్టు రాలడానికి గల మూల కారణాలను అర్థం చేసుకున్న తర్వాత రూపొందించిన సంపూర్ణ విధానం అవసరం.

బయోటిన్ అధికంగా ఉండే కొన్ని సాధారణ ఆహారాలు: బయోటిన్ వివిధ రకాల సహజ ఆహారాలలో కూడా కనిపిస్తుంది. ఇది ఈ మూలాలను కలిగి ఉన్న సమతుల్య ఆహారాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది మరియు ఈ ముఖ్యమైన విటమిన్ యొక్క తగినంత తీసుకోవడం నిర్ధారిస్తుంది. అవి :

గుడ్లు: గుడ్లు సొనలు ముఖ్యంగా బయోటిన్ యొక్క మంచి మూలం.

నట్స్ మరియు విత్తనాలు: బాదం, వేరుశెనగ, పొద్దుతిరుగుడు గింజలు మరియు వాల్‌నట్‌లలో బయోటిన్ పుష్కలంగా ఉంటుంది.

చిక్కుళ్ళు: బీన్స్, కాయధాన్యాలు మరియు సోయాబీన్స్‌లో బయోటిన్ ఉంటుంది.

తృణధాన్యాలు: వోట్స్, బార్లీ మరియు గోధుమ వంటి తృణధాన్యాలలో బయోటిన్ కనిపిస్తుంది.

చిలగడదుంపలు: చిలగడదుంపలు బయోటిన్‌కు మంచి మూలం మాత్రమే కాకుండా ఇతర అవసరమైన పోషకాలను కూడా అందిస్తాయి.

అవయవ మాంసాలు: కాలేయం మరియు మూత్రపిండాల మాంసాలలో బయోటిన్ అధికంగా ఉంటుంది.

చేపలు: సాల్మన్, ట్రౌట్ మరియు సార్డినెస్ బయోటిన్ యొక్క మంచి మూలాలు.

పాల ఉత్పత్తులు: పాలు, చీజ్ మరియు పెరుగులో బయోటిన్ ఉంటుంది.

కూరగాయలు: బచ్చలికూర, బ్రోకలీ మరియు కాలీఫ్లవర్ వంటి కొన్ని కూరగాయలలో బయోటిన్ ఉంటుంది.

పండ్లు: అరటి పండులో బయోటిన్ పుష్కలంగా ఉంటుంది. అయితే కొన్ని ఇతర పండులతో పోలిస్తే వాల్యూమ్ తక్కువగా ఉంది.

'దాడి'కి సీఎం అనేక అవకాశాలు ఇచ్చారు

ఆయనే వాటిని తిరస్కరించారు
దాడి వీరభద్రరావు రాజీనామాపై మంత్రి అమర్నాథ్ కామెంట్స్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దాడి వీరభద్రరావుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక అవకాశాలు ఇచ్చారని, ఆయనే వాటిని తిరస్కరించారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు రాజీనామాకు సంబంధించి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అమర్నాథ్ సమాధానం చెబుతూ 2024 ఎన్నికలలో విజయం కోసం పనిచేసే వారు మాత్రమే పార్టీలో ఉండాలని, పార్టీలో ఉంటూ ఎవరు వెన్నుపోటు పొడవద్దని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదేపదే చెపుతూ వస్తున్నారని అన్నారు. స్వార్థం కోసం పనిచేసేవారు పార్టీలో ఉండనవసరం లేదని చెప్పారు. దాడి వీరభద్రరావు పాటి చేయాలన్న తపనతో ఉన్నారని, ఈ విషయాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఆయనకు ఎమ్మెల్యే పదవి ఇవ్వకలేకపోయినా, భవిష్యత్తులో మంచి పదవులు ఇస్తామని చెప్పారని, అయినా ఆయన వాటిని పరిగణలోకి తీసుకోలేదని మంత్రి అమర్నాథ్ అన్నారు.

పింఛను కానుక రూ.3 వేలుకు పెంపు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వైయస్ఆర్ పింఛను కానుకగా రూ.3 వేలుకు పెంపు జరిగినదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర తెలిపారు. పెంచిన వై యస్ ఆర్ పింఛను కానుక పంపిణీ కార్యక్రమం బుధవారం లయన్స్ క్లబ్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తి అన్నారు. పింఛను రూ.2750 నుండి రూ.3 వేలుకు పెంపు జరిగిందని ఆయన అన్నారు. అవ్వాతాతలకు అండగా ఉన్నారని ఆయన చెప్పారు. ఆర్థికంగా మహిళలకు చేయూత ఇవ్వడానికి అనేక పథకాలు అందిస్తున్నారని చెప్పారు. పింఛనును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతీ ఒక్కరూ ఆర్థిక అభ్యున్నతి దిశగా అడుగులు వేయాలని ఆయన సూచించారు. పేదల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. శాసన సభ్యులు అలజంగి జోగారావు

మాట్లాడుతూ ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో పింఛను పెంచారన్నారు. కుటుంబాలకు పింఛను మాత్రమే కాదు అంగ్ల విద్య, జగనన్న కానుక, అమ్మ ఒడి తదితర పథకాలు అందించడం జరుగుతోందని ఆయన అన్నారు. ఎండ, వాన లేకుండా ప్రతి నెల మొదటి తేదీన డబయాన్సే తలుపుతట్టి పింఛను అందించడం జరుగుతోందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 1693 నూతన పింఛన్లు మంజూరు కాగా అందులో బలిజిపేట 190, భామిని68, గరుగుబిల్లి 120, గుమ్మలక్ష్మిపురం 74, జియ్యమ్మ వలస 9, కొమరాడ 115, మక్కువ 97, పాచిపెంట 44, పాలకొండ (పట్టణం)33,పార్వతీపురం 183, పార్వతీపురం (పట్టణం) 103, సాలూరు 97, సాలూరు (పట్టణం) 109, సీతంపేట 92, సీతానగరం 213, వీరఘట్టం 146 ఉన్నాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నిరంతరం అందిస్తున్న పింఛను కానుక క్రింద 1,43,800 పింఛన్లు ఉన్నాయని తెలిపారు. అందులో బలిజిపేట 10,868, భామిని 7,089, గరుగుబిల్లి 8,289, గుమ్మలక్ష్మిపురం 6,754, జియ్యమ్మ వలస 8,789, కొమరాడ 8,559, కురుపాం 7,041, మక్కువ 8,407, పాచిపెంట 6,947, పాలకొండ 7,357, పాలకొండ (పట్టణం) 3,453, పార్వతీపురం 10,752, పార్వతీపురం (పట్టణం) 5,496, సాలూరు 8,535, సాలూరు (పట్టణం) 5,840, సీతంపేట 8,183, సీతానగరం 11,286, వీరఘట్టం 9957 ఉన్నాయని చెప్పారు. వృద్ధాప్యపు పింఛను కానుకగా 80,510 మందికి, చేనేత కార్మికులు 779 మంది, వితంతువులు 34,677 మంది, కల్లు గీత కార్మికులు 193 మంది, మత్స్యకారులు 833 మంది, ఒంటరి మహిళలు 2,373 మంది, చర్మకారులు 1,883 మంది, కళాకారులు 314 మంది పొందు తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వర, వైస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు టిడ్కో గృహాల పట్టాలను అందజేసిన రాఘవ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 84 వ వార్డు 12 సచివాలయ పరిధిలో 192 మంది లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన టిడ్కో గృహాల పట్టాలను 84వ వార్డు ఇన్‌చార్జ్ కోరుకొండ రాఘవ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. అందులో భాగంగా సొంత ఇంటి కల సహకారం చేయాలని పక్కా గృహాలు మంజూరు చేశారన్నారు. లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఏడువాకల నారాయణరావు, గాడి మాధురి నాయుడు, కొణతాల సత్యనారాయణ, నత్తిబాబు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనవరి 4న రామనారాయణం నుండి అమృత రథ శోభాయాత్ర

విజయనగరం, (విశాఖ సమాచారమ్): జగద్గురు రాంభద్రాచార్యులు శ్రీ హనుమాన్ సేనా ట్రస్టు సంకల్పంతో అమృత రథయాత్రను ప్రారంభించారు. ఆ రథం బుధవారం రామనారాయణం చేరుకుంది. ఆ రథంలో సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రథం 75 తీర్థాలు మరియు పవిత్ర పుణ్యక్షేత్రాలను తిరుగుతూ అన్ని తీర్థాల నుండి నీరు, మట్టిని సేకరించి, జనవరి 13, 2024న అయోధ్యకు చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో జనవరి 4వ తేదీ గురువారం ఉదయం శ్రీ రామనారాయణం అధ్వర్యంలో, రామనారాయణం నుండి అమృత రథ శోభాయాత్ర నిర్వహించబడుతుందని ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉదయం 08 గంటలకు రామ నారాయణం నుండి శోభాయాత్రగా 'వై' జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, ఎన్సీఎస్ మల్టీ ప్లెక్స్, శ్రీ వెంకటేశ్వర టెంపుల్, టీటీడీ కళ్యాణ మండపం, కోట జంక్షన్, దాసన్న పేట రైతు బజార్, మీదుగా భువనేశ్వర్ చేరుకుంటుంది. ఈ శోభాయాత్రలో జిల్లాలో గల అన్ని ఆధ్యాత్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, భక్తులు అందరూ పాల్గొనవలసిందిగా ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ కోరుకున్నారు.

సంక్రాంతి పండగకు భారతీయ రైల్వే శుభవార్త

ప్రతి ఏడాది సంక్రాంతి పండగ సందర్భంగా రైళ్లు కిక్కిరిసిపోతాయనే విషయం తెలిసిందే. రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే ఈ ఏడాది 32 ప్రత్యేక రైళ్లను నడపనుంది. సికింద్రాబాద్-బ్రహ్మపూర్, బ్రహ్మపూర్-వికారాబాద్, విశాఖపట్నం-కర్నూలు సిటీ, శ్రీకాకుళం-వికారాబాద్, సికింద్రాబాద్-తిరుపతి, సికింద్రాబాద్-కాకినాడ టౌన్, సికింద్రాబాద్-నర్సాపూర్ మార్గాల్లో తిరుగుతాయి. 2024 జనవరి 7వ తేదీ నుంచి జనవరి 27 మధ్య వివిధ తేదీల్లో ప్రయాణించనున్న ఈ ప్రత్యేక రైళ్ల వివరాలు తెలుసుకుందాం.

జనవరి 7, 14 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి బ్రహ్మపూర్ (ట్రైన్ నంబర్ 07089)

జనవరి 8, 15న బ్రహ్మపూర్ నుంచి వికారాబాద్ (07090)

జనవరి 9, 16న వికారాబాద్ నుంచి బ్రహ్మపూర్ (07091)

జనవరి 10, 17న బ్రహ్మపూర్ నుంచి సికింద్రాబాద్ (07092)

జనవరి 10, 17, 24 తేదీల్లో విశాఖపట్నం నుంచి కర్నూలు సిటీ (08541)

జనవరి 11, 18, 25 తేదీల్లో కర్నూల్ సిటి నుంచి విశాఖపట్నం (08542)

జనవరి 12, 19, 26 తేదీల్లో శ్రీకాకుళం నుంచి వికారాబాద్ (08547)

జనవరి 13, 20, 27 తేదీల్లో వికారాబాద్ నుంచి శ్రీకాకుళం (08548)

జనవరి 10, 17న సికింద్రాబాద్ నుంచి తిరుపతి (02764)

జనవరి 11, 18న తిరుపతి నుంచి సికింద్రాబాద్ (02763)

జనవరి 12న సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ (07271)

జనవరి 13న కాకినాడ టౌన్-సికింద్రాబాద్ (07272)

జనవరి 8, 15న సికింద్రాబాద్ - బ్రహ్మపూర్ (07093)

జనవరి 9, 16న బ్రహ్మపూర్ - సికింద్రాబాద్ (07094)

జనవరి 10న నర్సాపూర్ - సికింద్రాబాద్ (07251)

జనవరి 11న సికింద్రాబాద్ - నర్సాపూర్ (07252)

జగన్నాథపురంలో ఘనంగా ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పేద ప్రజల ఆరోగ్య భద్రత లక్ష్యంగా మళ్లీ జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంభించారు. ప్రజల పక్షపాత ప్రభుత్వం మనది రాష్ట్రంలో 3527 జబ్బులకు ఆరోగ్య పథకం అమలు చేస్తూ 5 లక్షల నుంచి 25లక్షల రూపాయల వరకు పెంచిన గొప్ప మానవతా ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం పురపాలక సంఘంలో గల జగన్నాథపురం ప్రాంతం వార్డు సచివాలయం-1 పరిధిలో నేడు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో సీఎం వైయస్ జగన్ తీసుకు గతంలో తీసుకు వచ్చిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం అయింది అని నాడు అని రాష్ట్ర స్థాయిలో 1.60 కోట్ల పైచిలుకు ప్రజలు వినియోగించుకోగా మన పార్వతీపురం నియోజకవర్గము పరిధిలో సుమారుగా 64 వేల మంది ప్రజలు వినియోగించు కోవడంతో ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు ఎంతగానో అవసరం అని గుర్తించిన సీఎం జగన్ ఈ గొప్ప కార్యక్రమాన్ని కొనసాగిస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష 2.0ను మళ్లీ ప్రారంభించి అవసరం ఉన్న ప్రతీ ఒక్క ప్రజానీకానికి కూడా మెరుగైన వైద్యం అందించాలి అన్న సదుద్దేశంతో చేపట్టిన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి, జిల్లా డిఎం & హెచ్ఓ జగన్నాథరావు, మున్సిపల్ కమిషనర్ రామప్పల నాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, కౌన్సిలర్ సభ్యులు, నాయకులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతి భాజపాతోనే సాధ్యం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): బిసిల అభ్యున్నతి భాజపాతోనే సాధ్యమని ఓ బి సి ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ గునుపూరు వెంకటరమణ అన్నారు. బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బీసీల అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం మరిచిందని, జీరో బడ్జెట్ బీసీ నిధులతో పాలన చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు ఓబీసీ స్టేట్ ప్రెసిడెంట్ గోపి శ్రీనివాస్ రంగాల పిలుపుమేరకు ఈ నెల 7వ తారీఖున బీసీ సామాజిక వైతాళ్ల సభ విశాఖపట్నంలోని ఏ.ఎస్. రాజా కళాశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే ఓబీసీ రా... కదిలి రా.. అనే నినాదంతో కరపత్రాలను విడుదల చేసి భాజపా నాయకులని, కార్యకర్తలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి నాయుడు, జిల్లా జనరల్ సెక్రెటరీ కె.గిరిబాబు, పాలూరి భారతి, డొంకాడ పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

వైయస్ఆర్ పెన్షన్ కానుక రు.2,750 నుంచి రూ.3 వేలకు పెంపు

విజయనగరం: ఈ నెల నుండి పెంచిన పింఛన్ 3000 రూపాయలను జిల్లా వ్యాప్తంగా 2,85,675 మంది లబ్ధిదారులకు రూ.83.54ల కోట్లు అందిస్తున్నామని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు పేర్కొన్నారు.

బుధవారం వైఎస్సార్ పెన్షన్ కానుక పెంచిన పెన్షన్ రూ. 3 వేలు అందించే కార్యక్రమంలో భాగంగా కాకినాడ రంగరాయ వైద్య కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. లైవ్‌లో జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ అడిటోరియం నుండి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, ఎం.ఎల్.సి ఇందుకూరి రఘురాజు పాల్గొని ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును, సిఎం లేఖను పింఛన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమం లో డి.ఆర్ డి ఎ పి.డి కళ్యాణ చక్రవర్తి, జీస్ దబ్లు జిల్లా కో ఆర్డినేటర్ నిర్మల దేవి, మెప్మా పి.డి.సుధాకర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాత్రికేయులతో చైర్మన్ మాట్లాడుతూ సామాజిక భద్రత కింద అందచేస్తున్న "వై ఎస్ ఆర్ పింఛను" కానుక

జనవరి ఒకటి నుంచి మరో రూ.250లు పెంచడం ద్వారా రూ.3 వేలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో 8 రకాల ఫింఛన్లను వృద్ధాప్య పెన్షన్, చేనేత కార్మికుల పెన్షన్, వితంతు పెన్షన్, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్ జెండర్ పెన్షన్, మత్స్యకారుల పెన్షన్, ఒంటరి మహిళల పెన్షన్, సాంప్రదాయ చర్మకారుల పింఛనులను రూ.2750/-ల నుండి రూ.3,000/-లకు పెంచడం ద్వారా ఫింఛన్ల పంపిణీ మొత్తం 83.54 కోట్ల రూపాయలకు పెరిగిందన్నారు.

జిల్లాలో నూతనంగా మంజూరైన 3709 మందికి రు.1.11 కోట్లను అందిస్తున్నామన్నారు.

2019లో 53.45 కోట్లుగా ఉన్న ఈ పింఛన్ నాలుగేళ్లలో రూ.83.54 కోట్లకు పెరిగిందని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో చెప్పిన మాటలన్నిటినీ నిలబెట్టుకుంటూ వచ్చారని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం ఎన్నికల ముందే 2 వేలకు పెంచిందని, ఈ ప్రభుత్వం విడతల వారీగా 3 వేలకు పెంచిందని పేర్కొన్నారు. గతంలో జన్మ భూమి కమిటీలకు లంచాలు ఇవ్వలేక అర్హత ఉండి కూడా పింఛన్ అందని వారు చాలా మంది ఉండేవారని, నేడు పారదర్శకంగా రూపాయి లంచం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందజేస్తున్నామని అన్నారు. ప్రతి నెల 1వ తేదీనే ప్రామాణికంగా చేసుకొని పింఛన్ అందజేసే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని అన్నారు. నేటి నుండి 8వ తేదీ వరకు పింఛన్ల పంపిణీ కార్యక్రమము ప్రజాప్రతినిధుల సమక్షములో మండల స్థాయిలో, మున్సిపాల్టీల్లో నిర్వహిస్తామన్నారు. ప్రతి మండలంలో పండగలా పింఛన్ పంపిణీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 25 లక్షల వరకు పరిమితిని పెంచారని, చెప్పిన మాట ప్రకారం జగన్ మోహన్ రెడ్డి హామీలను నిలబెట్టుకున్నారని అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ప్రజలంతా కూడా పెద్ద కొడుకులా ఆదరించాలని కోరారు.

విజయవాడలో మంత్రి బొత్స కార్యాలయం వద్ద ఉద్రిక్తత

ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఏపీ ప్రభుత్వానికి కొత్తకొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే పలు విభాగాలకు చెందిన ఉద్యోగులు, వర్కర్లు వివిధ డిమాండ్లతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. తాజాగా నిరుద్యోగులు రోడ్డెక్కారు. విజయవాడలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు నిరుద్యోగులు, డీఎస్సీ కార్యకర్తలు యత్నించారు. డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వారు ఆందోళన చేశారు. ఈ క్రమంలో వారిని అడ్డుకునేందుకు పోలీసులు యత్నించారు. దీంతో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట జరిగింది. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పెంచిన పింఛనుతో అవ్వా తాతల జీవితాల్లో వెలుగులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పేదల కష్టాలను చూసి చలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రూ.3 వేల పింఛనును నేడు అవ్వా తాతలకు అందిస్తున్నారని పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. పెంచిన పింఛనుతో అవ్వా తాతలు, అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ముల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు.

కొత్త ఏడాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ.3వేల వై.ఎస్.ఆర్. పింఛను కానుక పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి బుధవారం ఉదయం కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజి గ్రౌండ్స్‌లో లాంఛనంగా ప్రారంభించారు.

జిల్లాలో ఈ కార్యక్రమం ఊడా చిల్లర్స్ ఎరినాలో అట్టహాసంగా, పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొనగా, జెడ్.పి చైర్ పర్సన్ జె. సుభద్ర, జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శాసనమండలి, దక్షిణ నియోజక వర్గ శాసనసభ్యులు వరుదు కళ్యాణి, వానుపల్లి గణేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లి భార్గున, జివిఎంసి కమిషనర్ సీఎం. సాయి కాంత్ వర్మ, డిసిఎంఎస్ చైర్ పర్సన్ పల్లా చిన్నతల్లి, మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

తొలుత ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాద యాత్రలో ఇచ్చిన హామీ మేరకు అవ్వా తాతలు, వికలాంగులు, వితంతువులకు దశల వారీగా నెలకు రూ.3వేలకు పింఛనును పెంచి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా రన్నారు. జిల్లాలో 1,66,829 మంది పింఛను దారులకు నెలకు రూ.50 కోట్లకు పైగా పంపిణీ చేస్తున్న సంగతిని ఆయన గుర్తుచేశారు. అలాగే పేదలందరికీ అన్ని సదుపాయాలను కల్పిస్తూ, నమాజంలో గౌరవంగా జీవించేలా చేశారన్నారు. గతంలో పింఛను కోసం మండుటెండలో పడిగాపులు పడుతూ, కమీషన్లు చెల్లించాల్సి ఉండేదని, ప్రస్తుతం ఎటువంటి వివక్షకు తావులేకుండా, 1వ తేదీనే వాలంటీరు ద్వారా నేరుగా లబ్ధిదారుని ఇంటికే పింఛను అందుతున్న విషయాన్ని వివరించారు. అందుతున్న పింఛనుతో అటు కుటుంబంలోనూ, ఇటు సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. పింఛను డబ్బులు వారి స్వీయ అవసరాలకు వెచ్చించుకునే అవకాశం లభించిందని తెలిపారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా పింఛన్లు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం ఇదని అన్నారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని, అంగ్ల మాధ్యమాన్ని అమలుచేసారని, ఇంటివద్దకే పరిపాలనను తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న మంచి కార్యక్రమాలను గుర్తించి, అండగా నిలవాలని కోరారు. అనంతరం వై.ఎస్.ఆర్ పింఛను కానుక గోడ పత్రికను జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించిన ఆయన కోనా శ్రీనివాసరావుకు దివ్యంగ పింఛనును, అంపవిల్లి శారదకు వితంతు పింఛనును అందజేశారు.

జివిఎంసి మేయర్ మాట్లాడుతూ పేదల కోసం తపన పడే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో పేదల కోసం ఇంతలా ఆలోచించిన ముఖ్యమంత్రి ఎవరూ లేరని కొనియాడారు. నాడు దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి పేదల కోసం అనేక కార్యక్రమాలను అమలుచేస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టరన్నారు. ప్రతి సంక్షేమ పథకం పేదలను దృష్టిలో ఉంచుకొని ప్రారంభించారని, విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు పేదలకు రూ.3వేలకు పింఛను పెంపు కార్యక్రమాన్ని అమలుచేసిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు.

శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ పాదయాత్రలో వృద్ధులు, మహిళలు, వితంతువులు, వికలాంగులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, దశల వారీగా పింఛనును రూ.3వేలకు పెంచడం జరిగిందన్నారు. ఈ పింఛను పెంపుతో పేదవారు కూడా సమాజంలో సంతోషంగా జీవించేలా ముఖ్యమంత్రి చేశారన్నారు. రంచనుగా ప్రతి నెల 1వ తేదీన వాలంటీరు ఇంటికి వచ్చి అందిస్తున్న పింఛను ప్రతి పేదవారికి ఒక భరోసాని ఇస్తుందన్నారు. పారదర్శకంగా ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపు నిచ్చారు.

జెడ్.పి చైర్ పర్సన్ కె.సుభద్ర మాట్లాడుతూ గతంలో పింఛన్లు అందుకోవడానికి వేచి ఉండాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి మారి ఇంటికే పింఛను వస్తోందని తెలిపారు. పెరిగిన పింఛనుతో వృద్ధులకు భరోసా లభించిందని, ఒకరిపై ఆధారపడకుండా సంతోషంగా జీవించే అవకాశం లభించిందన్నారు. మహిళలు, వితంతువులు, వికలాంగులు స్వతంత్రంగా జీవించగలుగుతున్నారన్నారు.

జిల్లా కలెక్టర్ డా॥ ఎ.మల్లిభార్గున మాట్లాడుతూ గతంలో రూ.2వేలు ఉండే పింఛనును దశల వారీగా రూ.3వేలకు పెంచడం జరిగిం దన్నారు. రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు వెళ్తున్నారని అన్నారు. పెంచిన పింఛను కార్యక్రమం 1వ తేదీన ప్రారంభమైందని, ఇందుకోసం జిల్లాలో 1,66,829 మంది వివిధ పింఛనుదారులకు రూ.50,38,00,500లు ప్రతి నెల వ్యయం చేయడం జరుగుతోం దన్నారు. రానున్న రెండు రోజుల్లోగా శత శాతం లబ్ధిదారులకు పింఛను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, పింఛనుదారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి పూలే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహిళా విద్యకు ఆద్యురాలిగా సావిత్రిబాయి పూలే నిలుస్తారని ఏయూ ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె.సమత అన్నారు. ఏయూ డాక్టర్ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఏయూ పరిపాలనా భవనలో కార్యక్రమం నిర్వహించారు. ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె.సమత పూలమాల వేసి అంజలి ఘటించారు. దేశంలో నేడు మహిళల అభ్యున్నతికి, ప్రగతికి తొలి అడుగు వేయించిన వ్యక్తిగా సావిత్రిబాయి పూలే నిలచిపోతారన్నారు. ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి ఆమె చేసిన కృషి నిరుపమానమన్నారు. సాంఘిక దురాచారాలకు ఎదురొడ్డి నిలచి పోరాడిన విధానం నేటి తరానికి స్ఫూర్తిని ఇస్తుందన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎ.పద్మిని, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య కె.సీతామాణిక్యం, డాక్టర్ పి.ఉష, మహిళా అధ్యయన కేంద్రం సిబ్బంది, వర్సిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

ఆడజన్మ



సరోజ గారు ఎవరండీ మేడం గారు మిమ్మల్ని పిలుస్తున్నారంటూ డాక్టర్ గారి గదిలోంచి బయటికి వచ్చిన నర్సు గట్టిగా పిలిచింది.

నేనేనండి ఒక సుమారు 30 సంవత్సరముల వయస్సు గల యువతి చేతిలో ఒక ఫైల్‌తో డాక్టర్ గారి గదిలోకి అడుగు పెట్టింది.

అది ఒక ప్రసూతి ఆసుపత్రి. డాక్టర్ శ్వేతకు గైనకాలజిస్టుగా చాలా మంచి పేరుంది. వచ్చిన పేషెంట్లను చాలా మంచి హృదయంతో గౌరవంగా ట్రీట్మెంట్ ఇస్తుంది. పేషంట్ల ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానం చెబుతుంది. పైగా నార్మల్ డెలివరీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. అందుకే హాస్పటల్ ఎప్పుడు కిటకిటలాడుతూ ఉంటుంది.

పురుడు అంటే పునర్జన్మంటారు. ఆడపిల్ల నెలతప్పిన రోజు దగ్గర నుంచి ఈ రోజుల్లో ప్రతి నెల డాక్టర్ చెకప్‌కి తిరగడం, స్కానింగ్లకు తిరగడం తప్పనిసరి. రోజులు అలా ఉన్నాయి

నమస్తే మేడం అంటూ రెండు చేతులు జోడించి డాక్టర్ గారికి నమస్కారం చేసింది సరోజ. చెప్పండి అంటూ డాక్టర్ గారు తలపైకి ఎత్తి చూశారు.

నా పేరు సరోజ. మాది పక్క ఊరు. మా ఆయన ఒక చిన్న ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. నాకు ఇద్దరు ఆడపిల్లలు. మళ్లీ ఇప్పుడు నేను అంటూ చేతుల్లోని ఫైలు డాక్టర్ గారి చేతిలో పెట్టింది. డాక్టర్ గారు ఫైల్ అంతా చూసి సరోజ కేసు ప్రశ్నార్థకంగా చూశారు.

నాకు ఇంక ఈ పిల్లలు పెంచే స్తోమత లేదు. మా ఆయన సంపాదనతో మా ఇల్లు గడవడం కష్టం అయిపోతోంది. మళ్లీ ఈసారి కూడా ఆడపిల్ల పుడుతుంది అని స్కానింగ్‌లో వచ్చింది. మగ పిల్లాడు అయితే అప్పో సొప్పో చేసి పెంచుకుందామని అనుకున్నాము. అందుకని మీరు ఎలాగైనా నాకు అబార్షన్ చేయాలి అంటూ పర్సులోంచి ఓ నోట్లకట్ట తీసి టేబుల్ మీద పెట్టింది.

అమ్మా మీరు చాలా బలహీనంగా ఉన్నారు. రక్తం చాలా తక్కువగా ఉంది. తప్పనిసరి పరిస్థితుల్లో తప్పితే, ఆడపిల్ల పుడుతుంది అనే కారణంగా అబార్షన్ చేయడం అనేది చట్టరీత్యా నేరం. అది నీకు నాకు కూడా సమస్య తెచ్చిపెడుతుంది. అంతే కాదు నీ ప్రాణాలకి ప్రమాదం. మీరు మరొకసారి ఆలోచించండి. ఒక్కసారి ఫోటో చూడండి అంటూ స్కానింగ్ ఫోటో నా చేతిలో పెట్టింది. అందులో లీలగా ఒక చిత్రం కనబడింది. రెండు చేతులు ఎత్తి దండం పెడుతున్నట్టుగా ఒక బొమ్మ కనబడుతోంది.

నా మనసు ఎటో పోయింది. నన్ను చంపొద్దు మహాప్రభో. రక్షించండి అంటూ ప్రార్థించినట్టుగా ఉంది. నాకు గుండెల్లో నుంచి దుఃఖం వచ్చింది.

అటు చూస్తే చాలీచాలని సంపాదన. ఇటు చూస్తే ఈ శిశు హత్య ఎటూ తోచక చాలాసేపు ఏడుస్తూ ఉండిపోయాను. డాక్టర్ గారు ఇలా చెప్పడం ప్రారంభించారు.

ఒక స్త్రీకి సంతానం కలగడం అనేది ఒక అదృష్టం. ఒక వరం. మాతృత్వంలో ఒక తీయని అనుభూతి ఉంది. అది అనుభవిస్తే కానీ అది ఎంత గొప్పదో మనం చెప్పలేం. చాలామందికి పిల్లలు పుట్టక గుడులు, గోపురాలు, పుట్టలు, గుట్టలు తిరుగుతున్న వాళ్లను చూస్తున్నాం. డాక్టర్ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. పిల్లలు పుట్టించడానికి ప్రత్యేకమైన ఆసుపత్రులు వెలిసాయి. ప్రత్యేకమైన పరిశోధనలు జరుగుతున్నాయి. టెస్ట్ ట్యూబ్ బేబీల సంగతి రోజు వింటూనే ఉన్నాం.

సహజంగానే పుడుతున్న పిల్లల్ని మధ్యలోనే ఇలా చంపేయడం ఎంతవరకు సమంజసం. కానీ కుదరదు మేడం పరిస్థితి అంటూ చెప్పిన సరోజ సమాధానం విని డాక్టర్ గారు అయితే నువ్వు నా మాట ఒకటి విను. నీకు ఉచితంగా వైద్యం చేస్తాను మందులు కూడా ఉచితంగా ఇస్తాను. ఆహారం కూడా మా హాస్పిటల్‌లో పెడతారు.

అయితే నువ్వు పుట్టబోయే బిడ్డని ఒకరికి దత్తత ఇవ్వాలి. వాళ్లు చాలా రోజుల నుంచి నా దగ్గరికి పిల్లల కోసం తిరుగుతున్నారు. వాళ్లు చాలా ధనవంతులు. బిడ్డకి లోటు రాకుండా చూసుకుంటారు.

పైగా వాళ్ళు మాకు దగ్గర బంధువులు కూడా. ఆడపిల్ల ఉన్నలోపం కారణంగా అవిడకి ఎప్పటికీ పుల్లలు పుట్టారు. వాళ్లకి ఆడపిల్ల మగపిల్లలనీ తేడా లేదు. ఎవరో ఒకరు సంతానం కావాలి.

దత్తత కూడా రిజిస్టర్ చేసుకుంటారు. ఆర్థికంగా కూడా ఆ పిల్లకి భరోసా ఇస్తారు. ఒకవేళ పిల్ల పుట్టిన తర్వాత నువ్వు మనసు మార్చుకుంటే వాళ్లకి ఏమీ అభ్యంతరం లేదు. ఆ విషయం కూడా వాళ్ళు డాక్యుమెంట్ పరంగా రాసిస్తారు. నువ్వు మీ భర్త తోటి ఆలోచించి నిర్ణయం రేపు చెప్పు అని చెప్పి డాక్టర్ గారు ఫైలు చేతికి ఇచ్చేశారు.

ఆటోలో ఇంటికి బయలు దేరిన సరోజ ఆలోచనలో పడింది. భర్తకి ఈ విషయం ఎలా చెప్పాలి. ఆయన ఏ రకంగా తీసుకుంటాడో. అబార్షన్ చేయించుకోవడానికి ఒప్పుకున్నాడు కానీ దత్తత అంటే ఏమంటాడో అనీ ఆలోచించుకుంటూ ఉండగా ఇంటి ముందు ఆటో దిగి గుమ్మంలోకి అడుగుపెట్టింది.

భర్త ఎదురు వచ్చి చేతిలోని స్కానింగ్ ఫైల్ అందుకుని మంచినీళ్లు గ్లాసు చేతుల్లో పెట్టాడు. అన్నం తిన్నారా అని ప్రశ్నించింది. లేదు నువ్వు చచ్చాక ఇద్దరం కలిసి తిందాం అని ఊరుకున్నాను అన్నాడు భర్త రామారావు.

భార్య భర్తలు ఇద్దరూ కలిసి భోజనం చేసి వంటిల్లు సర్దుకుని మంచం మీద నడుం వాల్చారు. పిల్లలు అప్పటికే మంచం మీద నిద్రపోతున్నారు. సరోజ డాక్టర్ గారు ఏమన్నారు? అబార్షన్ డేట్ ఫిక్స్ చేశారా? అంటూ భార్యని ప్రశ్నించాడు రామారావు. డాక్టర్ గారు చెప్పిన విషయం అంతా వివులుంగా చెప్పింది భర్తకి సరోజ. రామారావు మౌనంగా ఆలోచనలో పడిపోయాడు. అబార్షన్ అంటే ఒక ప్రాణిని హత్య చేయడమే. మరి దత్తత ఇవ్వడం అంటే మనకి ఆ పాపతోటి ఏ సంబంధం ఉండదు. మన ప్రాణం ఎవరో తీసుకుపోతున్నట్లు అనిపిస్తుంది. ఆడపిల్లకు పెళ్లి చేసి వేరొకరింటికి పంపితేగ తండ్రి తల్లడిల్లిపోతాడు. దత్తత ఇచ్చేస్తే మన కడుపున పుట్టిన పిల్లలకి మనం తల్లిదండ్రులుల కాము. మన రక్తం పంచుకు పుట్టిన పిల్లలు వేరొకరిని అమ్మానాన్న అని పిలుస్తారు. మన పేర్లు ఎక్కడా రికార్డుల్లో ఉండవు. ఇది కూడా ఒక నరకమే. అయినా పరిస్థితులు ఎటువంటి త్యాగానికైనా మనుషుల్ని తయారు చేస్తాయి. భార్య సరోజ కూడా చాలా బలహీనంగా ఉంది. పురుడొచ్చే వరకు మంచి పోషకాహారం మందులు ఇప్పించే పరిస్థితి లేదు. అందుకేనేమో దేవుడు ఇలా మార్గం చూపించాడు అనుకుంటూ సరే మంచి రోజు చూసుకుని హాస్పిటల్లో జాయిన్ అవుదువు గాని అంటూ భార్యకు చెప్పి కళ్ళు మూసుకుని నిద్రలోకి ఉపక్రమించాడు.

మర్నాడు ఉదయమే రామారావు పంతులు గారి దగ్గరికి పోయి ఆదివారం నాడు ముహూర్తం నిర్ణయించి పక్క ఊరు నుంచి అత్తగారిని రప్పించి మూట ముల్లె సర్దుకుని హాస్పిటల్‌కి వెళ్లి డాక్టర్ గారితో వివులుంగా మాట్లాడి సరోజనీ జాయిన్ చేసి కంపెనీకి వెళ్ళిపోయాడు రామారావు.

సరోజనీకి జనరల్ వార్డులో పదో నంబరు బెడ్ కేటాయించారు.

పొద్దున్న సాయంకాలం డాక్టర్ గారు వచ్చి పరీక్షలు చేసి మందులు ఇచ్చి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. డాక్టర్ గారే ప్రత్యేకత చూపిస్తుంటే మిగతా హాస్పిటల్ సిబ్బంది కూడా బైంక అన్ని అందిస్తున్నారు. ఇది ఏ జన్మల బంధమో. ఏ పూర్వ పుణ్యఫలమో. ఈ కలికాలంలో కూడా ఇటువంటి డాక్టర్ గారు దొరకడం చాలా అదృష్టం. ఆహార విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ. ఇంటి దగ్గర ఉంటే అటువంటి ఆహారం దొరకదు అనుకుంటూ ఉండగా రామారావు వచ్చి ఎలా ఉన్నావ్ అని భార్యను ప్రశ్నించాడు. భార్యకు సహాయంగా రాత్రి హాస్పిటల్ లో వరండాలో బల్లమీద రామారావు పడుకుంటాడు. తెల్లవారి ఇంటికి వెళ్లి కాలకృత్యాలు తీర్చుకొని టిఫిన్ తిని కంపెనీకి వెళ్ళిపోతాడు.

ఇలా నాలుగు నెలలు గడిచిపోయాయి. పురిటి సమయం కూడా దగ్గర పడుతోంది. సరోజలో టెన్షన్ మొదలైంది. ఈలోగా పిల్లని దత్తత చేసుకునే వాళ్లు వచ్చి అగ్రిమెంట్ మీద భార్యాభర్తలు ఇద్దరి చేత సంతకం చేయించుకుని రామారావుకి సరోజ అందులోనిది చదివి వినిపించి వెళ్లిపోయారు. ఆ దంపతులిద్దరూ బాగా డబ్బున్న వాళ్ళు అనుకుంటూ. మెడలకి చేతులకి అంతా బంగారమే. ఆయన కూడా దొరబాబులా ఉన్నాడు. ముందుగానే డాక్టర్ గారు చెప్పిన ప్రకారం పురుడు వచ్చిన తర్వాత సరోజ రామారావు దంపతులకు దత్తత ఇవ్వడం ఇష్టం లేకపోతే ఆ అగ్రిమెంట్ చెల్లదు అని వ్రాసి సంతకాలు పెట్టి ఇచ్చారు దంపతులిద్దరూ.

ఇంత దయామయులు ఎక్కడ దొరుకుతారు అనీ సరోజ ఆలోచిస్తుండగా కడుపులో నొప్పి ప్రారంభమైంది. నొప్పులు తొందర తొందరగా వస్తున్నాయి. నర్సు డాక్టర్ గారి ఆజ్ఞ ప్రకారం సరోజని లేబర్ రూమ్‌లోకి తీసుకువెళ్లింది. పెద్ద పెద్ద కళ్ళు, నల్లటి జుట్టు, పొడుగాటి కాళ్లు చేతులు, మంచి తెల్లటి రంగుతో ఆడపిల్ల పుట్టింది. రామారావుకి ఫోన్ చేసి చెప్పారు.

రామారావు హాస్పిటల్‌కి వచ్చేటప్పటికి సరోజని బెడ్ మీద, చంటిపిల్ల ఉయ్యాలోను నిద్రపోతున్నారు. పిల్లల్ని చూడగానే రామారావు మనసంతా ఎటో పోయింది. పిల్ల దిష్టి తగిలేలా ఉంది. ఈ పిల్లను పదిలేసి మనం ఉండగలమా. అసలు చంటి పిల్ల ఉన్న ఇల్లు ఎంత సందడిగా ఉంటుంది. బైయంతా దాంతోటే గడిచిపోతుంది. ఇలాంటి పిల్లల్ని ఎవరికి ఇవ్వగలం. అసలు ఆడపిల్ల గురించి తన ఆలోచన విధానం అంతా తప్పు. ఆడపిల్లలంటే భర్యు అని కట్న కానుకలు ఇచ్చి పెళ్లి చేయాలని భార్యని అబార్షన్‌కి ఒప్పించాడు. అసలీ పిల్ల ఎదిగేటప్పటికి దేశంలో పరిస్థితులు ఎలా ఉంటాయో. ఇప్పటికే ఆడపిల్లలు దొరకడం లేదు అనీ ఆలోచించుటూ రామారావు మనసంతా కకావికలం అయిపోయింది.

ఇంతలో సరోజ కళ్ళు తెరిచింది. ఎలా ఉంది బంట్లో అని ప్రశ్నించాడు. బాగానే ఉంది అని పిల్లని చూసారా అని ప్రశ్నించింది సరోజ భర్తని. దానికే చందమామలా ఉంది అని భార్యకు సమాధానం చెప్పి భార్యతో చాలాసేపు మాట్లాడి ఒక స్థిర నిర్ణయానికి వచ్చేసాడు.

సరోజకు డెలివరీ అయ్యి నాలుగు రోజులు అయ్యింది. నార్మల్ డెలివరీ మూలంగా ఐదో రోజు హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేసేసారు. రామారావు తల్లి పిల్లతో సహా డాక్టర్ గారి దగ్గరికి వెళ్లి కృతజ్ఞతలు చెప్పి వస్తుండగా మీరు వచ్చే నెలలో రెడీగా ఉండండి. వాళ్లు దత్తత ముహూర్తం పెట్టించుకునే కబురు చేస్తారు అంటూ చెప్పారు రామారావుతోటి డాక్టర్ గారు. సరే మేడం అంటూ బయటికి వచ్చేసి తల్లినీ పిల్లనీ తీసుకుని ఆటోలో ఇంటికి వచ్చేసారు రామారావు.

రోజులు గడుస్తున్నాయి. చంటి పిల్ల తోటి సమయం తెలియడం లేదు. పిల్ల కూడా ఒళ్ళు చేసి నుదుటిన అగరబొట్టు, బుగ్గన చుక్కతో పిల్ల మెరిసిపోతోంది. సరోజ ఆరోగ్యం రోజురోజుకి మెరుగుపడుతోంది. కానీ సరోజ దిగులుగా ఉంటోంది.

ఎప్పుడూ ఏదో కోల్పోయిన దానిలాగా ఆలోచిస్తూ ఉంటోంది సరోజ. సరోజ మనసు అర్థం చేసుకున్నారు రామారావు. దత్తత ముహూర్తం కూడా పెట్టించి వాళ్ల కబురు చేశారు. ఉన్నట్టుండి రామారావు ఒకరోజు మధ్యాహ్నం ఆఫీస్ నుండి ఇంటికి వచ్చి పద డాక్టర్ గారికి దగ్గరకు వెళ్దాం పిల్లని తయారు చేయి అంటూ బ్యాగ్ పట్టుకుని బ్యాగ్‌లో కాగితాలు పెట్టుకుని ఆటోలో ముగ్గురు బయలుదేరి వెళ్లారు హాస్పిటల్‌కి.

సరోజ ఎందుకు ఏమిటి అని అడగలేదు. డాక్టర్ గారు పిలుస్తున్నారు రండి అంటూ నర్సు తీసుకెళ్ళింది. ఆ ఎలా ఉంది పిల్ల? మీ ఆరోగ్యం ఎలా ఉంది? అంటూ పిల్లని తల్లిని పరీక్షించింది డాక్టర్ గారు.

ఇంతలో రామారావు బ్యాగ్‌లో నుంచి మూడు వందల కట్టలు అంటే సుమారుగా మూడు లక్షల రూపాయలు డాక్టర్ గారి టేబుల్ మీద పెట్టాడు. డాక్టర్ గారు ప్రశ్నార్థకంగా చూశారు. మేడం మమ్మల్ని క్షమించాలి మేము పిల్లని దత్తత ఇవ్వదంలేదు. ఆ బంగారు తల్లిని మేము వదులు కోదల్చుకోలేదు.

ఎలాగైనా కష్టపడి పిల్లల్ని పెంచుకుంటాను. అసలు ఆడపిల్లను గొంతు పిసికి చంపమని మీకు చెప్పేనందుకు నేను చాలా సిగ్గుపడుతున్నాను. దత్తత తీసుకోబోయే వారికి కూడా ఈ విషయం మేము ఇంటికి వెళ్లి చెప్తాం. క్షమాపణ కోరుకుంటాం అంటూ కళ్ళ నీళ్లు పెట్టుకున్నాడు. ఇన్నాళ్లు మీరు మా సరోజకి ఉచితంగా వైద్యం చేశారు. అందుకు ఫీజు ఈ మూడు లక్షలు తీసుకోండి అంటూ డాక్టర్ గారిని వేడుకున్నాడు.

మీరిచ్చిన ధైర్యం వలనే ఈ పసి ప్రాణం ఈ లోకంలోకి వచ్చింది అంటూ కృతజ్ఞతలు తెలిపాడు. అందరూ కళ్ళలు దూసి ఆడపిల్ల పీక కోసేందుకు తయారవుతున్న ఈ కాలంలో మీ వంటి డాక్టర్ దొరకడం మాకు అదృష్టం. సాంకేతికత పెరగడం ఆడపిల్ల చావుకు వచ్చింది అంటూ రామారావు డాక్టర్ గారికి రెండు చేతులెత్తి నమస్కరించాడు.

రామారావులో వచ్చిన మార్పుకి డాక్టర్ గారు చాలా ఆశ్చర్యపడ్డారు. కేవలం ఒక చిన్న మాటతో. తన వృత్తి పరంగా చేసిన సహాయంతో ఒక ఆడపిల్ల ఈ లోకంలోకి వచ్చింది. ఒక జీవితం నిలబడింది. ఆ హాస్పిటల్‌లో ఎంతోమంది పురుడు పోసుకుని వెళ్తుంటారు. ఆడపిల్ల పుట్టిందంటేనే అంత ఉత్సాహంగా ఉండరు. ఏమిటో తేడా అని మనసులో అనుకుంటూ తృప్తిగా ఊపిరి పీల్చుకుంది. దత్తత తీసుకోబోయే వారికి కూడా ఈ విషయం అంతా చెప్పి మరోచోట ప్రయత్నిద్దాం లెండి అంటూ డాక్టర్ గారు ఫోన్ పెట్టేశారు. రామారావు డాక్టర్ గారి దగ్గర సెలవు తీసుకుని భార్యని, పిల్లని తీసుకుని ఆటో ఎక్కాడు.

దారిలో భార్య సరోజ రామారావును ప్రశ్నించింది. ఏవండీ అంత డబ్బు ఎక్కడి నుంచి తెచ్చారు. ఏమైనా అప్పు చేశారా నిజం చెప్పండి అంటూ నిలదీసింది భర్తని. లేదు సరోజ నేను ఎక్కడా అప్పు చేయలేదు. డబ్బు మీ అమ్మగారు ఇచ్చారు ఇవాళ ఉదయం. నేను మన ఇల్లు అమ్మేద్దాం అనుకున్నా.

అదే విషయం అత్తయ్యతో చెప్పాను. అత్తయ్య వెంటనే తన ఒంటి మీద ఉన్న బంగారం యిచ్చి దీన్ని అమ్మేసి హాస్పిటల్ ఫీజు కట్టు నాయనా, ఎప్పట్లైనా నిది నీ పిల్లలకు ఇచ్చేదే. ఆ పసి ప్రాణం నిలబడిందంటే ఆ డాక్టర్ గారి మాట వల్లే. నాకు కూడా వయసు అయిపోయింది. నేను కూడా నా ఆస్తి ఒక మంచి పనికి ఇచ్చాను అని తృప్తితో చనిపోతాను అంటూ చెప్పింది. సరోజ కళ్ళలో నీళ్లు గిర్రున తిరిగాయి. సరోజ తల్లి చిన్నప్పుడే చనిపోతే రెండో పెళ్లి చేసుకున్నాడు తండ్రి. సరోజకి ఈవిడ సవితి తల్లి అవుతుంది.

ఆడదానికి ఆడది శత్రువు అంటారు. కానీ ఒకరు కాదు ఇద్దరు స్త్రీలు చేసిన సహాయం ఒక ప్రాణం నిలబడింది. దేవుడు ఎక్కడో ఉండడు. మనుషుల్లోనే ఉంటాడు అంటూ రామారావు పిల్లకి నామకరణ మహోత్సవం ఏర్పాటు చేసుకుని డాక్టర్ గారి పేరు, సరోజ సవితి తల్లి పేరు కలిపి వచ్చేలా శ్వేత ప్రసూన అని పేరు పెట్టాడు. ముగ్గురు ఆడపిల్లలను చూసి నాకు ముగ్గురు మహాలక్ష్ములు అంటూ ఆనందంగా కాలం గడప సాగాడు.

రచన : మధునాపంతుల చిట్టి వెంకట సుబ్బారావు
కాకినాడ 949179279

అంగన్వాడీలు హక్కులు అడిగితే అరెస్టులు చేస్తారా : ఏఐటీయూసీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు కనీసవేతనం, అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. దీనితో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రవీంద్ర నాథ్, ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసుతో పాటు అంగన్వాడీ నాయకులు, కార్యకర్తలు రాత్రి నుంచి గృహ నిర్బంధం, అక్రమ అరెస్టులు చేశారు. హక్కులు అడిగితే అరెస్టులు చేస్తారా అని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోనలక్ష్మణ ప్రభుత్వాన్ని ఒక్క ప్రకటనలో ప్రశ్నించారు.

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నుంచి మద్దతు వస్తే ఓర్వలేక, చూడలేని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అరెస్టులు చేసి పిరికిపంద చర్యలు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఈనెల 5వ తేది నుంచి అంగన్వాడీ విధులకు హాజరు కాకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరింపులు చేయడం దుర్మార్గం అన్నారు. ఎన్ని బెదిరింపులు చేసినా అరెస్టులు, నిర్బంధాలు, కేసులు, జైల్‌లో పెట్టినా సమ్మె ఆగదు అని హెచ్చరించారు. బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు తమ హక్కుల సాధన కోసం స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్‌లో రెండు రోజులకే నిరసన కార్యక్రమం చేపట్టారు. అందరూ భాగంగా నెహ్రూ జంక్షన్లో మానవహారంగా ఏర్పడి ప్రభుత్వం తక్షణం తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ జంక్షన్‌తో పాటు సమీపంలో ఉన్న రోడ్‌పై ట్రాఫిక్ జామైంది.

పద్మనాభంలో రూ.3వేల పింఛన్ల వితరణ

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో యంపిపి కంటుభోతు రాంబాబు, విశాఖ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు, వైస్ యంపిపి కోరాడ లక్ష్మణ రావు ఆధ్వర్యంలో నూతన పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి విచ్చేసిన అవంతి మండలం నాయకులు, 6000 మంది ఆశేష ప్రజానీకం నిరాజనాలు పలుకుతూ ఘనమైన సాదర స్వాగతం పలకడం జరిగింది.

కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాడు మాటిచ్చిన ప్రకారం నేడు 3000 రూపాయలకు పెన్షన్ పెంచి, రాష్ట్రం మొత్తం మీద పండగలా పింఛన్ల పంపిణీ కార్యక్రమం వాడవాడలా జరుగుతుంది అని, సంవత్సరంలో ఏడో ఒక పండుగ ప్రజలు జరుపుకునే వారని, అదే వైసిపి ప్రభుత్వం వచ్చాక జగనన్న పాలనలో ప్రతీ పేదవాడూ, ప్రతీ ఇంటిలో ప్రతీరోజూ పండగే అని, జగనన్న పాలన ఓ విశ్వనీయతకు నిదర్శనం అన్నారు. దానికి నిదర్శనం ఈరోజు అవ్వ తాతల కళ్ళలో వెల్లివిరిసిన ఆనందమే అని, నిజానికి చెప్పాలంటే గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఆర్థత ఉన్నా పించన్లు మంజూరుకు అప్పటి జన్మభూమి కమిటీలు పెట్టడాన్ని స్వయంగా పాదయాత్ర లో తెలుసుకున్న జగనన్న తాను అధికారం లోకి వచ్చిన వెంటనే అవ్వా తాతల పట్ల మానవత్వాన్ని కనబరుస్తూ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలోనే అత్యంత విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. పెన్షన్‌లు అందుకుంటున్న అవ్వ తాతల కళ్ళలో ఆనందం చూస్తుంటే వారికి జగనన్న అందించే పెన్షన్‌లు ఎంత ఉపయోగపడుతున్నాయో ఎవరూ చెప్పకుండా ఇట్టే అర్థమవుతుంది అని, గతంలో ఇవే పెన్షన్‌లు ఇవ్వడానికి గంటలు గంటలు తిప్పులు పడి, పడిగాపులు కాసే పరిస్థితి ఉంటే అలాంటి పరిస్థితిని మార్చి ఉదయం తొలి కోడి కూసే సమయానికి వాలంటీర్ల ద్వారా గడప వద్దకే వచ్చి అందివ్వడం జరుగుతోంది అని, రాజన్న కలలు కన్న స్వరాజ్యం జగనన్న తోనే సాధ్యం అనేలా పాలనలో తండ్రిని మించిన తనయుడుగా ప్రజల్లో గుండెల్లో నిలిచారని, మీకు అన్నం పెట్టే జగనన్న కాజోల్ నున్నం పెట్టే జగనన్న కావాలో అన్నది మీ చేతుల్లోనే ఉంది కనుక రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని నేను గెలిస్తే జగనన్న ముఖ్యమంత్రి అవుతారని ఆయన మరల గెలిస్తే మునుపటి కంటే మరింత సువరిపాలన అందిస్తామని మాట్లాడారు.

విశ్వనీయతకు అర్థం చెబుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమక్రమంగా పెన్షన్ పెంచుతూం అన్న రీతిన నూతన సంవత్సరంతో నూతనంగా 3000 రూపాయలకు పెంచడం జరిగింది. జగనన్న ఆలోచన ఎప్పుడూ ప్రజాహితమే మీరంతా ఆయనకు మద్దతుగా ఉండాలని మాట్లాడిన యంపిపి కంటుభోతు రాంబాబు, అనంతరం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు మాట్లాడుతూ అవ్వాతాతలకి అండగా జగనన్న నిలిచారని ప్రతీ ఇంట్లో పెద్ద కొడుకు మన ప్రియతమ నేత జగనన్న అని, కష్టాలు తెలిసిన వాడే సాయం చేయగలడని తండ్రి బాటలో నడిచి ఆయన పాలనను ప్రజలకు చేరువ చేయడమే జగనన్న లక్ష్యం అని మాట్లాడారు.

అనంతరం వైస్ యంపిపి కోరాడ లక్ష్మణ రావు మాట్లాడుతూ మాటలతో కోటలు కట్టడం జగనన్న రాదు చేతలతో చేసి చూపించడమే ఆయనకు తెలిసిన పాలన అని, ఆయన పాలన వివక్ష చూపలేదు ఓటు వేసిన వారికి వేయని వారికి ఓకె పాలన అందించారని. ఆయన పాలన గడప గడపకు చేరువై దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పాలన అందిస్తున్నారని రాబోయేది వైసిపి పాలనే అని మాట్లాడారు.

అనంతరం అవంతి చేతులు మీదుగా అవ్వా తాతలకు నూతన పెన్షన్‌లు, 119 మందికి శాశ్వత భూ హక్కు పత్రాలు పంపిణీ చేయడం అనంతరం, 6000 మందికి ఆత్మీయ ప్రేమ విందును అవంతి చేతులు మీదుగా వడ్డించి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పద్మనాభం మండలం వైసిపి పార్టీ శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీ గౌరీ సేవా సంఘం అనుబంధ సంస్థల నూతన పాలకవర్గాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ సేవా సంఘం పాలకవర్గం సర్వసభ సమావేశం బుధవారం ఆలయం మండపంలో జరిగింది. నూతన గౌరీ సేవా సంఘం, కొణతాల సుబ్రహ్మణ్యం ఎసి కళ్యాణ మండపం, మల్ల జగన్నాథ్ కళ్యాణ మండపం, పునర్ నిర్మాణ కమిటీలను మరియు పాలకవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. గౌరీ సేవా సంఘం నూతన అధ్యక్షులుగా శ్రీ న్యాసినాయుడు, కార్యదర్శిగా బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారిగా శరగడం జగదీష్, వీరితో పాటు 22 మంది కార్యాలయం సభ్యులు, కొణతాల సుబ్రహ్మణ్యం ఏసీ కళ్యాణ మండపం కన్వీనర్‌గా అల్ల మహాలక్ష్మి నాయుడు, అయ్యప్ప స్వామి దేవాలయం కన్వీనర్‌గా మల్ల సూర్యప్రకాష్ రావు, మల్ల జగన్నాథ్ కళ్యాణ మండపం నిర్మాణ కమిటీ కన్వీనర్‌గా పెంటకోట సుబ్రహ్మణ్యం, కో కన్వీనర్‌గా బుద్ధ రమణాజలు ఎన్నుకోబడ్డారు. వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ (పెద్దబాబు) నూతన కమిటీ పేర్లను ప్రకటించారు. ఈ కమిటీ కాలపరిమితి మూడు సంవత్సరాల పాటు ఉంటుందని కమిటీ సభ్యులు తెలియజేశారు.

సైకిలెక్కిన దాడి కుటుంబ సభ్యులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మంగళగిరిలో మాజి శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో టిడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మాజి మంత్రి దాడి వీరభద్రరావు, యువనాయకులు దాడి రత్నాకర్, దాడి జయవీర్ టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా వారిని కండువా వేసి పార్టీలోకి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. వీరితోపాటు వీరభద్రరావు అనుచరులు కూడా చంద్రబాబు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువా వేయించుకున్నారు. వీరిని చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరపు అచ్చం నాయుడు తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

కె.కె.నాయర్ ఎవరు?

అయోధ్య గురించి మనలో (నాకు కూడా) ఇప్పటి వరకు తెలియని సంగతి తెలుసుకోండి. ప్రతి హిందువు తప్పక తెలుసుకోవాల్సిన సమాచారం ఇది.

అయోధ్యలో శ్రీరామ జన్మ భూమి మనకు రావడానికి ఒక ముఖ్య కారకుడు అయిన కె.కె.నాయర్ గారి గురించి తెలుసుకుందాం.

కె.కె.నాయర్ అని పిలువబడే కందంగళం కరుణాకరన్ నాయర్ 1907లో సెప్టెంబర్ 7న కేరళలోని అలప్పుజాలోని గుటన్‌కడు అనే చిన్న గ్రామంలో జన్మించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు, అతను ఇంగ్లాండ్ వెళ్లి 21 సంవత్సరాల వయస్సులో బారిస్టర్ అయ్యి స్వదేశానికి తిరిగి వచ్చే ముందు ICS పరీక్షలో విజయం సాధించాడు.

కేరళలో కొంతకాలం పనిచేసిన ఆయన నిజాయితీకి పేరుగాంచాడు. ధైర్య సాహసాలు ప్రదర్శించి ప్రజల సేవకునిగా పేరు తెచ్చుకున్నారు.

1945లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సివిల్ సర్వెంట్‌గా చేరారు. అతను వివిధ పదవులలో పనిచేశాడు. జూన్ 1, 1949న ఫైజాబాద్ డిప్యూటీ కమిషనర్ మరియు జిల్లా మేజిస్ట్రేటుగా నియమితులయ్యారు.

బాల రాముని విగ్రహం అయోధ్య మందిరంలో హఠాత్తుగా కనిపించిందని ఫిర్యాదు రావడంతో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అప్పటి ప్రధాని నెహ్రూ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ అక్కడికి వెళ్లి విచారణ చేయవలసిందిగా కె.కె.నాయర్‌ను కోరగా, కె.కె. నాయర్ తన సబార్డినేట్, శ్రీ గురుదత్ సింగ్‌ని దర్యాప్తు చేసి నివేదిక ఇమ్మనమని కోరాడు.

సింగ్ అక్కడికి వెళ్లి సమగ్ర నివేదికను కె.కె. నాయర్‌కు అందించారు. హిందువులు అయోధ్యను రాముడు (రామ్‌లల్లా) జన్మస్థలంగా ఆరాధిస్తున్నారు అని, అది ఒక మసీదుగా ఉంది అని, అక్కడ ముస్లింలు సమస్యలు సృష్టిస్తున్నారు కానీ అది హిందూ దేవాలయమని ఆయన నివేదిక తెలియచేసింది. అంతే కాక అక్కడ పెద్ద దేవాలయం నిర్మించాలని కూడా ఆయన సూచించారు. దాని కోసం ప్రభుత్వం భూమి కేటాయించాలని, గొడవలు జరగకుండా ముస్లింలు ఆ ప్రాంతానికి వెళ్లకుండా నిషేధించాలని ఆయన నివేదికలో పేర్కొన్నారు.

ఆ నివేదిక ఆధారంగా ఆలయానికి 500 మీటర్ల పరిధిలో ముస్లింలు వెళ్లడాన్ని నిషేధిస్తూ నాయర్ ఉత్తర్వులు జారీ చేశారు. (ఈ నిషేధాన్ని ఇప్పటి వరకు ప్రభుత్వం కానీ, కోర్టు కానీ ఎత్తివేయ లేకపోవడం గమనార్హం).

ఇది విని, నెహ్రూ చిరాకుపడి కోపం తెచ్చుకుని ఆ ప్రాంతం నుండి హిందువులను తక్షణమే ఖాళీ చేయించి రామ్ లల్లాను తొలగించాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.

నెహ్రూ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ వెంటనే హిందువులను ఖాళీ చేయించాలని, రామ్‌లల్లా విగ్రహాన్ని తొలగించాలని నాయర్‌ను ఆదేశించారు.

కానీ నాయర్ ఆ ఉత్తర్వులను అమలు చేసేందుకు నిరాకరిస్తూ, మరోవైపు, రాము లల్లాకు రోజూ పూజ చేయాలని మరో ఆదేశం జారీ చేస్తూ పూజకు అయ్యే ఖర్చు, పూజ చేసే పూజారి జీతం కూడా ప్రభుత్వమే భరించాలని ఉత్తర్వు జారీ చేశారు.

ఈ ఉత్తర్వుతో భయపడిన నెహ్రూ వెంటనే నాయర్‌ని ఆ పదవి నుండి తొలగించాలని ఆదేశించారు. అయితే, నాయర్ అలహాబాద్ కోర్టుకు వెళ్లి తన కేసు తానే వాదించుకుని నెహ్రూ జారీ చేయించిన తొలగింపు ఉత్తర్వులకు వ్యతిరేకంగా విజయం సాధించాడు. నాయర్‌ను తిరిగి విధులోకి తీసుకోవాలని, అదే స్థలంలో పని చేసేందుకు అనుమతించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశం నెహ్రూకు చెంప పెట్టులా తగిలింది.

ఈ పరిస్థితులలో అయోధ్య వాసులు ఎన్నికల్లో పోటీ చేయాలని నాయర్‌ను కోరారు. అయితే ప్రభుత్వోద్యోగి అయిన తాను ఎన్నికల్లో పోటీ చేయలేనని నాయర్ చెప్పడంతో, నాయర్ భార్యను అయినా పోటీ చేయాలని అయోధ్య వాసులు కోరారు. ప్రజల అభ్యర్థనను అంగీకరిస్తూ, శ్రీమతి శకుంతలా నాయర్ ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల నందర్భంగా అయోధ్యలో అభ్యర్థిగా బరిలోకి దిగారు.

అప్పట్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించినా అయోధ్యలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థిపై నాయర్ భార్య భారీ మెజారిటీతో గెలిచారు.

శ్రీమతి శకుంతల నాయర్ 1952లో జనసంఘ్‌లో చేరి సంస్థను అభివృద్ధి చేయడం ప్రారంభించారు. ఇది చూసి ఆశ్చర్యపోయిన నెహ్రూ మరియు కాంగ్రెస్ పార్టీ నాయర్‌పై ఒత్తిడి తీసుకురావడంతో నాయర్ తన పదవికి రాజీనామా చేసి అలహాబాద్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేయడం ప్రారంభించాడు. 1967లో పార్లమెంటుకు ఎన్నికలు ప్రకటించ బడినప్పుడు, ప్రజలు నాయర్ మరియు అతని భార్యను పోటీకి ఒప్పించడంలో విజయం సాధించారు. బహ్రైచ్ మరియు కైసర్‌గంజ్ నియోజకవర్గాలను గెలవడానికి ప్రజలు నాయర్ దంపతులకు సహాయం చేసారు. వారిది ఒక చారిత్రాత్మక విజయం.

శకుంతల నాయర్ మొత్తంగా ఒక సారి ఎమ్మెల్యే గా మూడు సార్లు ఎంపీగా గెలిచారు

విచిత్రం ఏమిటంటే నాయర్ గారి పలుకుబడి ఎంత అంటే అతని డ్రైవర్ కూడా ఫైసలాబాద్ నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభ సభ్యునిగా ఒకసారి ఎన్నికయ్యాడు.

ఆ తర్వాత ఇందిర పాలనలో దేశంలో అత్యవసర పరిస్థితి విధించినప్పుడు ఈ దంపతులను అరెస్టు చేసి జైలులో పెట్టారు. కానీ వారి అరెస్టు అయోధ్యలో భారీ అలజడికి కారణం అవ్వడంతో భయపడిన ప్రభుత్వం వారిని జైలు నుండి వెంటనే విడుదల చేసింది.

ఆ దంపతులు అయోధ్యకు తిరిగి వచ్చి తమ ప్రజా సేవను కొనసాగించారు. స్వాతంత్ర్యానంతరం అయోధ్య కేసును తొలిసారిగా పరిష్కరించింది నాయర్. ఇది పూర్తిగా అతనిచే నిర్వహించబడింది. మరి ఇప్పటికీ కూడా ఆయన అధికారిగా జారీ చేసిన ఉత్తర్వులను హిందూ వ్యతిరేకులు మార్చలేకపోయారు.

నాయర్ జారీ చేసిన ఆ ఆదేశాలు ఆధారంగానే పూజలు మరియు రామ్‌లల్లా దర్శనం ఇప్పుడు కూడా కొనసాగుతోంది.

1976లో, మిస్టర్ నాయర్ తన స్వగ్రామానికి తిరిగి రావాలనుకున్నాడు. అయితే ఆయన వెళ్లేందుకు ప్రజలు అనుమతించలేదు. అయితే నాయర్ తన చివరి రోజుల్లో తన స్వగ్రామంలో ఉండాలనుకుంటున్నానని ప్రజలకు నచ్చచెప్పి వీడ్కోలు తీసుకున్నారు.

సెప్టెంబర్ 7వ తేదీ 1977 లో ఆయన తన స్వగ్రామంలో శ్రీరామచంద్రమూర్తి పాదారవిందాలకు చేరుకున్నాడు. ఆయన చితాభస్మాన్ని స్వీకరించేందుకు ఒక బృందం కేరళకు వెళ్లింది. ఆ చితాభస్మాన్ని అలంకరించిన రథంలో ఘనంగా ఊరేగించి శ్రీరాముడు రోజూ స్నానం చేసి సూర్యుడిని ఆరాధించిన అయోధ్యలోని సరయు నదిలో నిమజ్జనం చేసారు.

నాయర్ కృషి వల్లనే మనం అయోధ్యలోని శ్రీరామ జన్మ భూమిలో పూజలు చేయగలుగుతున్నాం. అయోధ్య ప్రజలు ఆయనను దైవమైన వ్యక్తిగా పరిగణించడంలో అందుకే ఆశ్చర్యం లేదు.

ఆయన అయోధ్య విషయంలో చేసిన కృషికి గాను విశ్వహిందూ పరిషత్‌వారు అతని స్వగ్రామంలో భూమిని కొని అతనికి స్మారక చిహ్నం నిర్మించారు. కె.కె.నాయర్ పేరుతో ప్రారంభించబడిన ట్రస్ట్ సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మరియు శిక్షణను అందిస్తోంది.

గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గొరవ పథక సంచాలకులు, అదనపు పథక సంచాలకుల వారు అనకాపల్లి జిల్లా సమాఖ్య ఎగ్జిక్యూటివ్ మెంబర్లు అందరూ చీడికాడ మండల పరిధిలోని కొత్తపల్లి, పెద్దగోగడ గ్రామాలకు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా హాజరు అయ్యారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా చేపట్టిన ఎసీ టైం మనీ సేంద్రియ వ్యవసాయ రైతులను కలిసి వారు చేసిన వ్యవసాయ విధి విధానములు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమునకు అగ్రికల్చరల్ ఏడి, జెడ్ పి ఎన్ ఎఫ్ అడిషనల్ డిపిఎం హాజరు అయ్యారు.

సాదర స్వాగతం

ఫ్రెండ్స్ కామెడీ క్లబ్

విశాఖపట్నం మరియు హైదరాబాద్

12వ వార్షికోత్సవ ఆహ్వానము

ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించు వినోదాల విందులో బాగంగా

"సవ్వుకుందాం రండి" (అవధాన రూపకం)

184వ ప్రదర్శన (పేరడి అవధానం)

పాల్గొనువారు:

జె.ఎల్. నరసింహం, (హాస్యావధాని), కె.ఎల్. కామేశ్వరరావు, (సమన్వయ కర్త)
బి. మోహన్ కృష్ణ, (అప్రస్తుత), ఎమ్.వి. సుబ్రహ్మణ్యం, (నిర్వాహన)

పృచ్ఛకులు : సందూరి రామకృష్ణ, డా॥ రజబు, డేవిడ్‌రాజు,
బబర్లపల్లి ప్రకాష్, శివజ్యోతి, తులసి రమేష్, బవ్వాని లక్ష్మి

ముఖ్య అతిథులు :

శ్రీ దాడి సత్యనారాయణ గారు, ఎ.పి మా అధ్యక్షులు
శ్రీ తిలక్ పట్నాయక్, ట్యాక్స్ కన్‌సల్టంట్, ఎన్‌టాచ్ (ప్రెసిడెంట్)
శ్రీ బి. మల్కాజ్రి, లిబెర్టీ జి.ఎమ్. స్టీల్ ప్లాంట్,
డా॥ పురుషోత్తమ్, ఎలర్జీ హోమియోపతి,
శ్రీ బాదంగీర్ సాయి, రంగసాయి గ్రంథాలయం

వేదిక :

పౌర గ్రంథాలయం, ద్వారకానగర్, విశాఖపట్నం.

తేది : 07-01-2024, సమయం : సా॥ 6.30 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు

అందరూ ఆహ్వానితులే

ఇట్లు

ఎమ్.వి. సుబ్రహ్మణ్యం,
వ్యవస్థాపక అధ్యక్షులు, ఫ్రెండ్స్ కామెడీ క్లబ్.
ఫోన్ : 9177363068, 9440115268

నేడు సత్యనారాయణపురం'టిడ్కో' గృహప్రవేశాలు

● 2,744 మంది లబ్ధిదారులు ● చేకూరిన లబ్ధి 202. 86 కోట్ల రూపాయలు

● మంత్రి అమర్నాథ్ చొరవతో పూర్తయిన బృహత్తర పథకం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రూపాయి-రూపాయి కూడబెట్టి, ఇటుక ఇటుక పేరిస్తే గాని ఇల్లు కట్టలేరు. ధనికులకు, మధ్య తరగతి వారికి సొంత ఇంటి కల నెరవేరినా పేదలకది అందని ద్రాక్షలాగానే ఉంటుంది. తమ సొంత ఇంటి కలలు నెరవేరుస్తారన్న ఆశతో పేద జనం అనేక ప్రభుత్వాలను గద్దినెక్కించాయి. అయితే పాలకుల చేతిలో మోసపోవడం పేదవారికి ఆనవాయితీగానే మారిపోయింది. గత ప్రభుత్వ అధినేతలు పేదలకు ఇల్లు కట్టిస్తామని మాట ఇచ్చారు తప్ప, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న దాఖలాలు చాలా తక్కువ. మాట ఇస్తే మడమ తిప్పని వైయస్సార్ కుటుంబం అధికారంలోకి వచ్చాక పేదల జీవితాల్లో వెలుగులు ప్రసరించాయి. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో పేదలు పడుతున్న కష్టాలను తెలుసుకొని, వారికి సొంత ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని అమలు చేయాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని అధికారులు చెప్పినా ఏ మాత్రం వెరవకుండా లక్షలాది టిడ్కో ఇళ్ల నిర్మాణానికి జగన్మోహన్ రెడ్డి నిర్ణయించుకుని ఏకంగా కాలనీలని నిర్మించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం అంటే ఇది కాదా? గత ప్రభుత్వాలకు సాధ్యం కానీ ఇంతటి మహత్తర గృహ నిర్మాణ కార్యక్రమానికి బాటలు వేసిన జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

ఇదంతా ఒక ఎత్తు అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభిమాన పాత్రునిగా, ఆయన నిర్దేశించిన లక్ష్యాలను అవలీలగా చేదిస్తూ పార్టీలో, నియోజకవర్గ ప్రజలలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నియోజకవర్గమైన అనకాపల్లిలో టిడ్కో ఇళ్ల నిర్మాణం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసి గురువారం గృహప్రవేశాలకు సిద్ధం చేశారు. ఇప్పటివరకు అనకాపల్లి నియోజకవర్గ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం జరగలేదు. అనకాపల్లి సత్యనారాయణ పురంలో 2, 744 టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తయింది. కేవలం సత్యనారాయణ పురంలో నిర్మించిన టిడ్కో ఇళ్లలో 2,744 మంది లబ్ధిదారులకు 202.86 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందంటే, ప్రభుత్వం పేదల పట్ల ఎంత అంకితభావంతో పనిచేస్తుందో అర్థం చేసుకోవచ్చు.

టిడ్కో లబ్ధిదారులకు ముందే వచ్చిన సంక్రాంతి

ఇదిలా ఉండగా టిడ్కో లబ్ధిదారులకు సంక్రాంతి ముందే వచ్చిందని చెప్పుకోవచ్చు. అత్యంత సౌకర్యవంతంగా నిర్మించిన గృహాలలోకి అడుగుపెడుతున్న వీరికి ఏ మేరకు లబ్ధి చేయకుండా తెలిస్తే ఆశ్చర్యమేస్తుంది.

ఈ టిడ్కో గృహాలను మూడు రకాల కేటగిరీలుగా విభజించారు. 300 ఎస్.ఎఫ్.టి కలిగిన గృహాలకు గత ప్రభుత్వం లబ్ధిదారులకు 2.65 లక్షల రూపాయలు చొప్పున బ్యాంకు రుణాన్ని అందజేసింది. సదరు లబ్ధిదారుడు 20 సంవత్సరాలలో కట్టవలసిన మొత్తం 7. 20 లక్షలు. అయితే ఈ ప్రభుత్వంలో 300 ఎస్.ఎఫ్.టి కలిగిన గృహాలకు 7.20 లక్షల రూపాయల లబ్ధి చేకూరింది.

365 ఎస్.ఎఫ్.టి. లబ్ధిదారుడు 50 వేల రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. అయితే ఈ ప్రభుత్వం కేవలం 25 వేల రూపాయలు చెల్లిస్తే సరిపోయింది. మిగిలిన 25 వేల రూపాయలు లబ్ధి చేకూరినట్టు అవుతుంది.

అలాగే 430 ఎస్.ఎఫ్.టి. కలిగిన ఇల్లు పొందిన లబ్ధిదారుడు గత ప్రభుత్వంలో లక్ష రూపాయలను తన వాటాగా చెల్లించవలసి వచ్చేది. కానీ ఈ ప్రభుత్వం 50 వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించి మిగిలిన 50 వేల రూపాయలను లబ్ధి చేకూర్చింది.

కాగా గత ప్రభుత్వంలో ఈ ఇళ్ల రిజిస్ట్రేషన్ ఖర్చులను లబ్ధిదారులు లబ్ధి భరించవలసి వచ్చేది. కానీ ఇప్పుడు 75 వేల రూపాయల రిజిస్ట్రేషన్ ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది.

ఇవన్నీ ఇలా ఉండగా సత్యనారాయణపురం టిడ్కో హౌసింగ్ కాలనీలో, సురక్షితమైన మంచినీటి పథకాన్ని, విద్యుత్ సరఫరా, సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు నివాసయోగ్యమైన పరిస్థితులు కల్పించారు.

మంత్రి అమర్నాథ్ చొరవ

టిడ్కో గృహాల నిర్మాణాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అనునిత్యం పరిరక్షిస్తూ వస్తున్నారు. టిడ్కో కాలనీలో ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలకు సంబంధించి అయన అధికారులతో పదేపదే సంప్రదింపులు జరిపారు. పేదలకు ఇస్తున్న ఇల్లు పది కాలాల పాటు చెక్కుచెదరకుండా ఉండాలన్న అమర్నాథ్ ఆశయానికి అనుగుణంగా అధికారులు పనిచేశారు.

రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను డా॥పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు అంబేద్కర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో గల మాధవధార, విద్యుత్‌నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో శంకువానిపాలెం మరియు బుచ్చిరాజుపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో బుచ్చిరాజుపాలెం, 04లు సందర్శించి అక్కడ నిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు మరియు డెంటల్‌తో సహా ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియ చేసారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ గైనకాలజి, జనరల్ మెడిసిన్ మరియు ఆర్తోపెడిక్, డెంటల్‌కు సంబంధించి చూస్తారని తెలియచేస్తారు. ఈ శిబిరాల్లో ముఖ్యంగా ఉచిత నేత్ర వైద్యం, కంటి శుక్లాలను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేసి కళ్ళద్దాలు ఇస్తారు. కనుక ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మరియు రక్త పరీక్షలు, వివిధ రకాలైన పరీక్షలు కూడా చేస్తారని, అనేక రకాల మందులు కూడా ఉచితంగా అందచేస్తారని తెలియచేసారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు మొత్తం 605 శిబిరాలు జూన్ నెలాఖరు వరకు కొనసాగు తాయని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ సందర్భవలో డా॥ వి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, స్థానిక వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది మరియు నాగభూషణం, ఎంపీహెచ్ఈఓ పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

వైఎస్ఆర్ పింఛన్ కానుక సభలో మంత్రి అమర్నాథ్ వెల్లడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో పేదలు, వృద్ధులకు ఇస్తున్న పింఛను సరిపోవటం లేదని గ్రహించి, తాను అధికారంలోకి వచ్చాక దళవారీగా 3 వేల రూపాయలు పెన్షన్ ఇస్తానని ప్రకటించి, దాన్ని నిజం చేశారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ పింఛన్ కానుక కార్యక్రమం బుధవారం జరిగింది. కాకినాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పింఛనుదారులకు 3000 రూపాయలు పింఛన్ అందజేసిన సమయంలోనే, తుమ్మపాల గ్రామంలో భారీగా జరిగిన సభలో మంత్రి అమర్నాథ్ కూడా 3000 రూపాయల పింఛనును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పింఛను ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితులు ఉండేవని, లంచం ఇస్తే కానీ పింఛన్ ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు అన్నారు. 2019లో సుమారు 36 లక్షల మంది పింఛన్దారులకు 450 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసేదని, అయితే నేడు 66 లక్షల మందికి 1950 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఖర్చు చేస్తున్నారని మంత్రి అమర్నాథ్ వివరించారు. కోవిడ్ సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు లేనప్పటికీ కూడా లబ్ధిదారులకు పింఛన్ సకాలంలో అందించారని అమర్నాథ్ చెప్పారు. పేదలకు, వృద్ధులకు అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మళ్ళీ ఆదరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఇది ఇలా ఉండగా జగనన్న ఆరోగ్య సురక్ష కింద ప్రతి పేదవాని ఇంటికి వైద్యం నేరుగా అందేలా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. అలాగే పేదల కోసం పెద్ద ఎత్తున గృహాలు నిర్మిస్తున్న ఘనత కూడా జగన్ మోహన్ రెడ్డిదేనని ఆయన చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు పెద్ద ఎత్తున ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చూసి, ప్రజా ప్రతినిధులుగా తాము సంతోషిస్తున్నామని అన్నారు. అలాగే అతి చిన్న వయసులోనే మంత్రి పదవి చేపట్టి, అనకాపల్లి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన అమర్‌నాథ్‌ని చూసి గర్వపడుతున్నామని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ చైర్మన్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలేవీ కూడా పేద ప్రజలను పట్టించుకోలేదని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే వారికి అండగా నిలిచిందని, ఈ బాధ్యతను గుర్తించి తిరిగి వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

Welcome

SIKHARAM ART THEATRES

HYDERABAD. Regd. No. 416/18

Indian Soul

SWAMY VIVEKANANDA

161th Jayanthi Celebrations

Presenting

SWAMY VIVEKANANDA VISISTA PURASKAR

Swamy Vivekananda Statue Presentation

11-01-2024, on Thursday at 6.00 pm

Venue : KALASUBBA RAO KALAVEDIKA, Sri Thyagaraya Ganasabha, Chikkadpally, Hyd.

Nominations are Invited in the Fields of

Social Service - Corona Warriors - Education - NGO's

Art & CulturePolitical - Music - Dance - Instrumental

Devotional - Jyotishya - Achaka Purohith - Vasthu

Business Field & Other Activities

Last Date for Registration 05-01-2024

G. Krishna
Founder Secretary
9494523562

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల

వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 21-01-2024, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమొనీ

9393949345, 8074541283

Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676